
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 30, అక్టోబర్ 2024 16 పేజీలు

## బీబీనగర్ ఎయిమ్స్‌లో డ్రోన్ ద్వారా వైద్య సేవలు ప్రారంభం



16లో.. వర్చువల్ ద్వారా ప్రారంభించిన ప్రధాని మోడీ

# దళారుల పాలవుతున్న ధాన్యం



- కేంద్రాలు ప్రారంభించి చేతులు ఎత్తేసిన అధికారులు
- కళ్ళాల్లోనే ధాన్యం .. కష్టాల్లో కర్షకులు
- అన్నదాతలకు తప్పని ఎదురుచూపులు
- ఆగం ఆగం అవుతున్న రైతు కుటుంబాలు

**భువనగిరి, ప్రభాతవార్త :** ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాల్సిన అధికార యాంత్రాంగం హంగు ఆర్భాటాల నడుమ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చేతులు దులుపుకుంటున్నారు. పరిస్థితిని ఆసరాగా తీసుకున్న మధ్య దళారీ వ్యాపారులు కళ్ళాలోనే కాంటాలు పెట్టి రైతుల ధాన్యాన్ని అడ్డికి పావుశేరు కొనుగోలు చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలం పంట కోతలు ప్రారంభం అయ్యి 20 రోజులు గడిచిపోతున్నా నేటికి మిల్లు ట్యాగింగ్‌ల ప్రక్రియ పూర్తి చేయకపోవడంతో క్షేత్రస్థాయిలోని అధికారులు సైతం కొనుగోలు కేంద్రాలను మొక్కబడిగా కొన్ని మండలాల్లో ప్రారంభించి మమ అనిపిస్తున్నారు.ఇదిలా ఉండగా మిల్లర్లతో ప్రభుత్వ సంప్రదింపుల సమస్య సందిగ్ధంగా ఉండడంతో అన్నదాతల పరిస్థితి ముందు నుయ్యి .. వెనుక గొయ్యి.. అన్న చందంగా తయారైంది.

2 లో..

# భూ వివాదాలు శాశ్వత పరిష్కారానికి చర్యలు



2 లో..

- భూసర్వేకు కార్యాచరణ
- వ్యవసాయ క్షేత్రానికి నక్ష తప్పనిసరి
- సర్వేయర్ల కొరత
- నక్ష ఆధారంగా రిజిస్ట్రేషన్లు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** భూవివాదాల పరిష్కారానికి ప్రభుత్వాలు ఎన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ గ్రామాల్లో, పట్టణాల్లో భూ వివాదాల సమస్య కొనసాగుతోంది. ధరణీ రాకముందు, వచ్చిన తర్వాత కూడా భూ సమస్యలు తలెత్తుతున్నాయి. చిన్నచిన్న సమస్యలు పెద్దవిగా మారి వివాదాలకు తావిస్తున్నాయి. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం కూడా నెలకొంటున్న సంగతి తెలిసిందే వ్యవసాయ భూములతో పాటు ఇతర భూములకు కూడా ధరలు విపరీతంగా పెరిగాయి.

# సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి





2 లో..

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త :** మంగళవారం ఆయన మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే) సందర్భంగా ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతున్నదని బిసి, ఎస్సీ, ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలలో వారి పరిస్థితులు మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని తెలిపారు.

# దళారుల పాలవుతున్న ధాన్యం

మొదటి పేజీ తరువాయి

వాస్తవంగా క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ నిర్దేశించిన లక్ష్యాల మేరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సిన పీఏసీఎస్, ఐకేపీ నిర్వహకులు అటువైపు దృష్టి సారించడం లేదు. జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీల్లో 369 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి జిల్లా ఉన్నతాధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటి వరకు సగం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు జిల్లా అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం కొన్ని మండలాల్లో ఏ ఒక్క కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన దాఖలాలు లేకపోవడం గమనార్హం. ప్రధానంగా అడ్డగూడూరు, మోత్కూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), మోటకొండూర్, వలిగొండ, రామన్నపేట మండలాలలో వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్కడక్కడ ప్రారంభిస్తున్న తూకాలు వేయడానికి సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఆసక్తి కనపరచడం లేదు. గత్యంతరం లేక అన్నదాతలు అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణిపై విసిగి వేసారి అడ్డికి పావుశేరు మధ్యదళారీ వ్యాపారులకు వేబ్రిడ్జి క్వాంటాల వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాల్సిన దుస్థితి దాపురించిన సంబంధిత అధికార యంత్రాంగం మనస్సు మాత్రం చెలించడం లేదని వ్యవసాయ రైతు కుటుంబాలు దుమ్మెత్తి పోస్తున్నారు. భువనగిరి, మోటకొండూర్, ఆలేరు, రామన్నపేట, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం, సంస్థాన్‌నారాయణపురం, మోత్కూరు, అడ్డగూడూరు, బీ.బీ నగర్, తదితర మండలాల్లో అక్కడక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ధాన్యం కొనుగోళ్ళు చేసిన దాఖలాలు మచ్చుకైనా కనిపించడం లేదు. గుండాల మండలంలో నేటికి అటు ఐకేపీ, ఇటు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏ ఒక్క కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దాఖలాలు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోయకుండా నేరుగా మధ్య దళారీలకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన దుస్థితి దాపురించినా జిల్లా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ప్రభుత్వం ఒకవైపు పండించిన పంటకు అందుబాటులోనే కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించాలని పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నా క్షేత్రస్థాయిలోని అధికారుల నిర్లక్ష్య ధోరణితో అన్నదాతలకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో కంటికి రెప్పలా కాపాడుకుని పండించిన ధాన్యం దళారుల పాలు అవుతుంది. కళ్ళంలోనే ధాన్యపు రాశులు కొట్టుమిట్టాడుతున్నా కన్నీళ్ల పర్వంలో కర్షకులు ఆందోళనలో ఉండి తూకాల కోసం అన్నదాతలు ఎదురుచూపులు చూస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 21 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారుగా రూ.20,750 క్వింటాల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారుల గణాంకాలు వెళ్ళడిస్తున్నాయి. వలిగొండ మండలంలో 46 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికి ఇప్పటి వరకు వేములకొండ కొనుగోలు కేంద్రంలో 1000 బస్తాలు, బూర్గగడ్డలో 50 బస్తాలు వలిగొండ మండల కేంద్రంలో కేవలం 600ల బస్తాలు మాత్రమే తూకాలు వేసి సజావుగా ధాన్యం కొనుగోళ్ళు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులకు క్షేత్రస్థాయి అధికారులు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్న వైనంపై రైతు కుటుంబాల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. పోచంపల్లి, చౌటుప్పల్, బీ.బీ.నగర్ మండల కేంద్రాల్లో కొంతమేరకు కొనుగోళ్ళను చేపట్టినప్పటికి పండించిన ధాన్యాన్ని సకాలంలో తూకాలు వేయడానికి పీఏసీఎస్, ఐకేపీ నిర్వహకులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని అక్కడి వ్యవసాయ రైతాంగం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోయినా ప్రారంభించినట్లు తప్పుడు నివేదికలు పంపిస్తున్న క్షేత్రస్థాయి అధికారులపై కొరడా ఝుళిపించడంతో పాటు రెక్కలను ముక్కలుగా చేసుకుని పండించిన ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్ముకోకుండా జిల్లా కలెక్టర్ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు దక్కేలా ఏ మేరకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసువస్తుందని అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని ప్రతి ఇంటి నుంచి వివరాల సేకరణ జరగాలని దానికి తగిన విధంగా ప్రణాళిక రూపొందించాలని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్‌లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని అవసరమైతే సిఆర్‌పి, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. ఎన్యుమరేటర్‌కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబి) కేటాయించాలని 10 ఈబి బ్లాక్‌లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్‌వైజర్ ఉండాలని సూపర్‌వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనిఖీ చేయాలని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని గతంలో ఇలాంటి వాటిపై అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని సర్వే నిర్వహణకు అవసరమైన ఫారాలు, మార్గదర్శకాలు, ముద్రణ, స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని నవంబర్ 6 నుంచి సర్వేను ప్రారంభించాలని సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు వారి దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నింపిన షెడ్యూల్ ఫారాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోను పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే వివరాలను జిల్లాల వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర స్థాయికి తెలియజేయాలని అన్నారు. రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సూపర్‌వైజర్‌లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు, సిఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పనిచేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని దేశానికే రోల్ మోడల్ విధంగా మన పనితీరు ఉండాలని అన్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికి స్టిక్కర్ అంటించాలని నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతికయ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్యుమరేటర్‌లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను వెరిఫై చేయడం అంతే ముఖ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేశామని ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని షెడ్యూల్ రూపకల్పన, స్టిక్కర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని వీరికి జిల్లాస్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని ప్రజల వివరాల గోప్యతను పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సిఎస్ సూచించారు. అనంతరం ధాన్యం కొనుగోలుపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షించారు. జిల్లాలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో వచ్చే ధాన్యం దిగుబడి అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియేట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

## గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

**35 కిలోల గంజాయి, రెండు కార్లు, మూడు సెల్ ఫోన్లు సీజ్**

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:

భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో మంగళవారం రూరల్ పోలీసుల వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు 35 కిలోల గంజాయి ఆంధ్రా నుండి హైదరాబాద్‌కి తరలిస్తుండగా అనుమానంతో విచారించగా మొత్తం నలుగురు నేరస్థులు కలిసి ముందు ఒక కారును ఇద్దరు ఎస్కార్ట్‌గా, వెనుక కారులో ఇద్దరు గంజాయి తరలిస్తున్నారు. నలుగురు నేరస్తులను అరెస్టు చేసి రెండు కార్లను, 35 కిలోల గంజాయి, 3 ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భూ వివాదాలు శాశ్వత పరిష్కారానికి చర్యలు

మొదటి పేజీ తరువాయి

ఎకరం విలువ లక్షల్లో ఉండడంతో సెంటు భూమి కూడా భూ సమస్యలు పరిష్కారం కాకుండా దరఖాస్తులు చేసుకున్నప్పటికీ సరిపడా సర్వేయర్లు లేక భూసర్వేముందుకు సాగక సమస్యలు నెలకొంటున్నాయి. ఈ క్రమంలో భూవివాదాల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి వ్యవసాయ క్షేత్రానికి తప్పనిసరిగా నక్ష ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ దిశగా అడుగులు వేస్తుంది. ధరణిలో అవకతవకలు జరిగాయని ఆర్ఓ ఆర్ 2024 అమల్లోకి తేవాలని ప్రభుత్వము భావిస్తుంది. భూముల క్రయవిక్రయాలు జరిగేటప్పుడు భూ నక్ష చిత్రం తప్పనిసరిగా చేయాలని యోచిస్తుంది. ఈ సమస్య తీరాలంటే ప్రతి మండలానికి ఒక సర్వేయర్ ఉండాలి. సర్వేయర్ల కొరతతో గ్రామాల్లో భూవివాదాలు నెలకొంటున్నాయి. నెలల తరబడి భూములను సర్వే చేయకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. భూసమస్యలు పేరుకుపోతున్నాయి. సమస్యల పరిష్కారానికి ధరణి వెబ్సైటులో చోటు లేక వివాదస్పదమవుతుంది. సదరు పరిస్థితులను అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వే భూతస్త్రాల విభాగాల పటిష్టతపై కసరత్తు చేస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వ్యవసాయ భూముల సర్వే నిమిత్తము చేసుకున్న దరఖాస్తులు పెండిగ్లో ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 912 దరఖాస్తులు, నల్గొండ జిల్లాలో 1125 దరఖాస్తులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 440 దరఖాస్తులు రైతులు సర్వే నిమిత్తం చేసుకున్నారు. సర్వేయర్ల కొరత కారణంగా సర్వే ముందుకు సాగక నిలిచిపోయాయి. ప్రభుత్వ భూములు, పనులకు సంబంధించి సర్వే చేయడంలో సర్వేయర్లు నిమగ్నమయ్యారు. ప్రభుత్వ పనులకు ముందుగా ప్రాధాన్యత ఇస్తుండడంతో రైతుల భూముల సర్వేలో జాప్యం జరుగుతుంది. నల్గొండ జిల్లాలో 33 మండలాలు ఉండగా 21 మండలాలకు సర్వేయర్లు ఉన్నారు. ఆరు మండలాలకు డిప్యూటీ సర్వేయర్లు ఉన్నారు. ఆరు సర్వేయర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 16 మండలాలకు సర్వేయర్లు ఉన్నారు. ఏడు మండలాల్లో సర్వేయర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 16 మండలాలకు 15 మండలాల్లో సర్వేలు పనిచేస్తున్నారు. మండలంలో సర్వేయర్ పోస్టు ఖాళీగా ఉంది. సర్వేయర్ల కొరత కూడా భూ సమస్యలకు దారి తీస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నిజాం పాలనలో శత్వార్ పేరిట 1938 – 45 మధ్య కాలంలో సర్వే నిర్వహించినట్లు పేర్కొంటున్నారు. రెవెన్యూ గ్రామాల్లో పట్టాదారుల సమాచతో కాస్రా పహాని తయారుచేసి అందుబాటులో ఉంచింది. ప్రభుత్వాలు ఏర్పడ్డాక వాటినికొలమానంగా రెవెన్యూ శాఖ పరిగణలోకి తీసుకుంది. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న కాసర పహాని ఆధారంగానే భూ దస్త్రాల ప్రక్షాళన జరిగింది. భూముల వివాదాలు అలాగే ఉండిపోయాయి. పరిష్కారంలో భాగంగా భూ సర్వే అంశం నక్ష ఆధారంగానే రిజిస్ట్రేషన్లు చేయాలని ప్రభుత్వము యోచిస్తుంది. ఈ క్రమంలో సర్వేయర్ల అవసరం కూడా ఏర్పడింది. భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే సమగ్ర భూ సర్వేకు కార్యాచరణను రూపొందించి భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



గుండాల ప్రభాతవార్త:

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గుండాల మండల డిప్యూటీ తహసిల్దార్ నీలిమకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుండాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అన్ని రకాల ధాన్యానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల మండల కేంద్రంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన బాలయ్య, ఖాదరి లక్ష్మయ్య, గడుగు నర్సింహ్మా, రమేష్, మల్లేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హామీలను నేరవేర్చాలి: టీఎస్‌యూటీఎఫ్

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 29:**
నూతన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిపేస్టోలో ప్రకటించిన ఉపాధ్యాయుల హామీలను నేరవేర్చాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. మంగళవారం హాలియాలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన పెద్దవూర, హాలియా, తిరుమలగిరి సాగర్ మండలాల యూటీఎఫ్ మండల మహాసభల కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా విద్యారంగం నిర్లక్ష్యానికి గురైయిందని కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత కొన్ని ప్రయోజనాలు జరిగాయని టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు, ట్రాన్సర్లు, నూతన నియామకాలు జరిగాయన్నారు. అదే విధంగా ప్రతి మండలానికి ఒక రెగ్యులర్ ఎంఈవోను నియమించాలని పెండింగ్‌లో ఉన్నటువంటి ఐదు డీఏలను, జీపీఎఫ్‌లో ఉన్న పెండింగ్‌లను ఉపాధ్యాయులకు విడుదల చేసి పీర్సీని ప్రకటించాలని సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, పేరుమాళ్ల వెంకటేశం, బక్క శ్రీనివాసాచారి,




రాజు, రమాదేవి, వెంకన్న, విజయలక్ష్మి, చిన్న వెంకన్న, మన్నెం వెంకటేశ్వర్లు, చింతపల్లి రవీందర్, సయ్యద్ మియాత్, రమావత్ కృష్ణ, ఏర నాగుల సైదులు, గంజి శ్రీదేవి, సునీత, వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, వెంకన్న, బీవీ రావు, ప్రసాద్, వీరాసింగ్, షర్ఫుద్దీన్, మదుసూదన్, చంద్రయ్య, లింగయ్య, లూసీమేరీ, ఒరువాల సరిత, కేజీబీవీ ఉపాధ్యాయులు పార్వతమ్మ, సోని, మంజుల,సహదేవి, అమరయ్య, మాదురి, బ్యూలా, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయ వాదాన్ని బలపర్చాలి

**చౌటుప్పల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**



రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయ వాదాన్ని బలపర్చాలని భువనగిరి పార్లమెంట్ స్థాయి బిజెపి కన్వీనర్ బందారపు లింగస్వామి కోరారు. తంగడపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓట్లను నమోదు చేసుకోవాలని కోరుతూ మంగళవారం



పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలన్నారు. దేశ సమైఖ్యత, జాతీయత, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే టిపియుఎస్ అభ్యర్థిని జరుగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, బిజెపి నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఆలె చిరంజీవి, ఊడుగు వెంకటేశం, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, కణతాల అశోక్‌రెడ్డి, తోర్పునూరి కృష్ణ, కొండూరు దుర్గయ్య, బత్తుల రాజశేఖర్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### సెల్ కొనవ్వలేదని బాలుడి ఆత్మహత్య

**రామన్నపేట, అక్టోబరు29 ప్రభాతవార్త**
మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన 15సంవత్సరాల బాలుడు తన తండ్రి స్మార్ట్ ఫోన్ కొనవ్వలేదని మనస్థాపం చెంది సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో చిరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం రావడంతో రామన్నపేట ఎస్ఐ మల్లయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మంగళవారం విలేఖరులకు తెలిపారు.

### క్రషర్‌లో పడి వ్యక్తి మృతి

**మఠంపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఎన్.వి.బ్రిడ్స్ కంపెనీలో పని చేస్తున్న క్రషర్ ఆపరేటర్ ప్రమాదవశాత్తు క్రషర్‌లో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి మఠంపల్లి ఎస్ఐ, బాధితుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చౌటపల్లి గ్రామానికి చెందిన వంటిపులి నర్సింహారావు(36) ఎన్.వి బ్రిడ్స్ కంపెనీలో క్రషర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం విధుల్లో భాగంగా క్రషర్ వద్ద పని చేస్తూ ప్రమాదవశాత్తు అందులో పడి పోయాడు. అతనికి తీ వ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మంగళవారం పరిస్థితి విషమించి మృతి చెందటంతో మృతుని భార్య పుష్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

## జానా, జైవీర్‌ల పరామర్శలు

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 29:**



మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలు మంగళవారం హాలియాలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు శగం పెద్దిరెడ్డి, బిక్షంరెడ్డి కుటుంబాల్లోకి వెళ్లి పరామర్శించారు. వారి యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కొంత మంది నాయకులు గ్రామాల్లో కావాల్సిన పనుల గురించి ప్రస్తావించారు. వారి వెంట పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కాకునూరి నారాయణగౌడ్, గడ్డం సాగర్‌రెడ్డి, భగవాన్ నాయక్, పిల్లి అంజనేయులు, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


## సమయ పాలన పాటించని మండల పరిషత్ అధికారులు

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త**





సంస్థాన్‌నారాయణపురం మండల పరిషత్ కార్యాలయం ఉదయం 10.50 గంటల సమయంలో సైతం తాళం వేసి ఉంది. కార్యాలయ అధికారులు ఎవ్వరూ విధులకు హాజరు కాకపోవడంతో మండల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ అధికారుల పనితీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 11 గంటలు కావస్తున్నా కార్యాయల ప్రధాన ద్వారానికి తాళం వేసి ఉండటం.. ఆ తర్వాత కార్యాలయ అటెండర్, స్వీపర్‌లు వచ్చి ప్రధాన ద్వారం తాళం తీశారు. అయినా ఏ అధికారి రాకపోవడంతో కార్యాలయం మొత్తం బోసిపోయింది.



## పేదింటి ఆడపడుచులకు వరం కల్యాణలక్ష్మి పథకం...

**– కల్యాణలక్ష్మి లబ్దిదారులకు 100116 వేయిల చెకు లు అందజేత**
**-దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**



**పెద్దఅడిశర్లపల్లి,అక్టోబర్29,ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి పథకం వరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు,మంగళవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యలయంలో ఉమ్మడి పిఏపల్లి మండలంలోని వివిధ గ్రామలకు చెందిన లబ్దిదారులకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్ చేతుల మీదగా 100116 వేయిల రూపాయల చెక్కులను అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్ని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వడ్లపల్లి చంద్రారెడ్డి, భీమనపల్లి మాజీ ఎంపిటిసీ సింగం వెంకటేశ్వర్లు,రమావత్ రామ్మూర్తి,ఎలుగూరి జానకిరాం రెడ్డి, గున్‌రెడ్డి నరేష్ రెడ్డి,పడాల సైదులు,జూనియర్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## కుటుంబానికి ఆసరాగా ఒక్కటైనా యూనియన్ సభ్యులు

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల యూనియన్ ఆధ్వర్యం లో యూనియన్ సభ్యుడైన బోద శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.50వేలు మంగళ వారం అందజేశారు. పెద్దఅడిశర్లపల్లి మండలం పొల్కంపల్లి గ్రామానికి చెందిన బోదాస్ శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఇతడు కొండమల్లేపల్లిలో నివాసం ఉంటూ తూఫాన్ డ్రైవర్‌గా కొనసాగేవాడు. మృతునికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి తమ వంతు సహాయంగా కొండమల్లేపల్లి తుఫాన్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.50వేలు అతడి ఇంటికి వెళిల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తుఫాన్ యూనియన్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సోమ భిక్షపతి, ఏరుకొండ సైదులు, రమావత్ శంకర్, రమావత్ బాల్‌సింగ్, రమావత్ రాము, గంజి మల్లేష్, కురుకుల ఈదయ్య, బోద రమేష్, పులిగుంట్ల కిరణ్ కుమార్ రెడ్డి, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ హన్మంతరావును కలిసిన సైనిక కళాశాల ప్రిన్సిపల్ నిరూప

**బీబీనగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హన్మంతరావును మంగళవారం బీబీనగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సాయుధ దళాల కళాశాల ప్రిన్సిపల్ డాగనిరూప మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలో విద్యార్థులు జాతీయ స్థాయిలో సాధించిన విజయాలను తెలుసుకున్న కలెక్టర్ ముగ్ధులయ్యారు. ప్రిన్సిపల్ అసాధారణమైన నాయకత్వాన్ని, కళాశాల మిషన్ పట్ల వారి అంకిత భావాన్ని కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు.



# క్రిబ్ కో ఆర్‌జిబి సభ్యులుగా నంబూరి, దేగ, బజ్జూరీలు ఏకగ్రీవం

కోదాడ ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం నుండి స్వతంత్ర నియంత్రణ పొందిన బహుళ రాష్ట్ర సహకారా సంస్థ అయినా కృషక్ భారతీ కో-ఆపరేటివ్ లిమిటెడ్(మల్టీ స్టేట్ కోపరేటివ్ సంస్థ) క్రిబ్ కో రెగ్యులారిటీ గవర్నింగ్ బోర్డు సభ్యులుగా హైదరాబాద్ కాన్సెన్సీగా కోదాడ నియోజకవర్గానికి చెందిన కాపుగల్లు పిఏసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, బేతవోలు పిఏసిఎస్ చైర్మన్ బజ్జూరి రవీందర్ రెడ్డి, అనంతగిరి పిఏసిఎస్ చైర్మన్ దేగ బాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాదులోని హాకా భవన్‌లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన ఎన్నికల సహకరించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డికి తమ తమ సహకార సంఘంలో పాలక వర్గాలకు, సిబ్బందికి, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, తమను ఎన్నుకున్న రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం, ఆరోగ్యం

కోదాడ ప్రభాతవార్త:



క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డిలు అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కొమరబండ బాలల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ బాల బాలికల కబడ్డీ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఏజిఎఫ్ సెక్రటరీ ఆజం బాబా, కౌన్సిలర్ మామిడి పద్మ, దేగ శ్రీధర్, ఎస్ఎంసి చైర్మన్ క్రీడల కన్వీనర్, కొండల్ పెట్టా నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రకాష్, డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైతువేదికలో ఏఇవోల నిరసన ధర్నా

నేలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

ఇటీవల సస్పెండ్ చేసి ఏఇవోను వెంటనే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లి రైతువేదిక నందు మంగళవారం పలువురు



ఏఇవోలు నేల పైన కూర్చుని నిరసనలను వ్యక్తం చేస్తూ కొంత సేపు ధర్నా ఆందోళన చేసారు. రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ జరుగుతున్న సందర్భంలో విధులు నిర్వహిస్తూనే ఏఇవోలు తమ నిరసనలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఏఇవోలు శిరీష, శశిరేఖ, ఈశ్వరి, నిఖిల, అరవింద్, అవినాష్, భవాని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ధరలను తగ్గించాలి

నడిగూడెం,అక్టోబర్29,ప్రభాతవార్త :

నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతుండడంతో సామాన్య ప్రజానీకంపై భారం పడుతుందని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో విఫలమయ్యాయని అన్నారు. సామాన్య ప్రజానీకం నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఆందోళనలు చేపడుతున్నప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. పండుగల వేళ ధరల పెరుగుదల ప్రజలకు భారంగా తయారైందని అన్నారు. ధరలు మరింత పెరగకముందే ప్రభుత్వం స్పందించాలని అన్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు, మరోవైపు కూరగాయలు, గ్యాస్ ధరలు సామాన్యప్రజానీకం జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.

# సమగ్ర సస్యరక్షణపై అవగాహన


కోదాడ ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని రైతు వేదిక వద్ద మంగళవారం రైతులకు సమగ్ర సంరక్షణ అవగాహన కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడిఏ ఎల్లయ్య గ్రామంలోని పొలాలను సందర్శించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ.. రైతులు యూరియా ఎరువు వాడకం తగ్గించాలని, వాతావరణంలో మార్పుల వలన వరి పంట బ్యాక్టీరియా ఎండు తెగులు, తాటాకు తెగులు, అగ్గితెగులు, దోమ గమనించడం జరిగిందని, రైతులకు తెలియా చేస్తూ ఎండు తెగులు నివారణకు స్ట్రెప్టో మైసిన్, ప్లాంట మైసిన్, లేదా అగ్రిమైసిన్ 80 గ్రాములు, ఎకరానికి 200 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. దోమ నివారణకు పైమెట్రోజోన్ 120 గ్రాములు ఎకరానికి, ఆకుచుట్టు పురుగు, నల్లి నివారణకు, ఐసోసైక్లోసిరమ్ 120 ఎంఎల్ ఎకరానికి స్ప్రే చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రూప్సీ, సల్మా, మహేష్, నగేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన బాల బోయిన సావిత్రి కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూ.25వేల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవినేని రవికుమార్, ఆకుపాముల గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడి ఆరోగ్య పరిస్థితి బాగాలేక వైద్య సేవలు అందుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ జల్లేపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదానికి గురైన బాధితులకు అండగా ఉంటా

జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన షాపింగ్‌మాల్స్‌ను జనగామ డీసీసీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రమాదానికి గురైన శ్రీలక్ష్మీ, విజయ షాపింగ్‌మాల్స్, ఆర్ఎస్ బ్రదర్స్ బట్టల దుకాణం యజమానుల బాధితులను పరామర్శించారు. ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని ఆయన వారికి తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# పత్తికి మద్దతు ధర కల్పించాలి

నడిగూడెం,అక్టోబర్29,ప్రభాతవార్త :

రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు నష్టం జరగకుండా చూడాలని రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. తేమ పేరుతో మద్దతు ధర రాకపోవడంతో పత్తి రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ.7521లు మద్దతు ధర ప్రకటించిందని, రూ.10వేలు మద్దతు ధర ఇవ్వాలని ఆయన కోరారు. తేమ శాతం ఎక్కువగా ఉందని, వ్యాపారస్తులు, మధ్య దళారీలు తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తుండడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు నష్టపోకుండా చూడాలని వీరాంజనేయులు కోరారు.


# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

నడిగూడెం,అక్టోబర్29,ప్రభాతవార్త :

పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కాసాని కిషోర్ కోరారు. నెలల తరబడి స్కాలర్‌షిప్‌లు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రైవేటు యాజమాన్యాలు కూడా ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదని అన్నారు. కోట్ల రూపాయలు ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మెస్, కాస్మోటిక్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని అన్నారు. ఉపకార వేతనాలు విడుదల చేయాలని, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. బకాయి పడ్డ ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మంచినీటి కలుషితంపై కార్యదర్శికి వినతి

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని రేపాల గ్రామంలో కలుషితమైన నీరు వస్తున్నాయని రేపాల గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మ రెడ్డికి రేపాల గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రేపాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ముందున్నటువంటి కోనేరు నీరు ఎన్నో ఏళ్లుగా గ్రామంలోని 80 శాతం ప్రజలు వినియోగిస్తున్నారు. ఈ కోనేరుకు పక్కనే అనుకొని చెరువు ఉండడంతో చెరువు కోనేరు ఒకటిగా కలిసి నీరు కలుషితమైనవి, అయినా అధికారులు అవేనీటిని గ్రామ ప్రజలకి అందించడంతో కలుషితమైన నీరు వాడడం వల్ల గ్రామ ప్రజలు, అనేక వ్యాధులకు గురవుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి కోనేరుని పరిశీలించి కోనేరు నీరు కాకుండా వేరే బోరు వేసి కలుషితం లేని నీరు గ్రామ ప్రజలకు అందించాలని గ్రామ ప్రజలు అధికారుల్ని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు తుమ్మబాల విద్యార్థులు

బచ్చన్నపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త :

జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ సెలక్షన్స్ జనగామ జిల్లాలో ఈనెల 17న సాఫ్ట్‌బాల్ సెక్రటరీ భగత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా బచ్చన్నపేట మండలం మొండికుంట స్టేజీవద్దగల బిషప్ తుమ్మబాల హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎం.వరుణ్, డి.సాహిత్‌రెడ్డి, బాలికల విభాగంలో డి.గ్రీష్మ ఎంపికయ్యారు. వీరు వచ్చేనెల నవంబరు 2వ తేదీన మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొననున్నారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం వై.బాల, క్రీడా ఉపాధ్యాయుడు ఎం.ప్రేమ్‌చంద్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధ విధానాలను ఖండిద్దాం

### క్యూబా ప్రజలకు అండగా ఉందాం

### సిఐటియు సంఘీభావ ర్యాలీ




**నల్గొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధ విధానాలను ఖండిస్తూ క్యూబా ప్రజలకు అండగా నిలబడ దామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు జాతీయ కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణం సుభాష్ విగ్రహం దగ్గర నుండి సంఘీభావ ర్యాలీ నిర్వహించి ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గత 31 సంవత్సరాల నుండి క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక వాణిజ్య మరియు ఆర్థిక దిగ్బంధానికి ముగింపు పలకాలని అత్యధిక మెజా రిటీతో తీర్మానం ఆమోదించడం జరిగింది. అమెరికా సామ్రాజ్యవాద పెత్తనం మూలంగా క్యూబా అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటుందని తెలిపారు. ఆయుధాలను అమ్ముకోవడానికి దేశాల మధ్య చిచ్చు పెడుతూ యుద్ధ వాతావరణం కల్పిస్తుందని అన్నారు. క్యూబా మీద అమెరికా ఆంక్షలు విధించడం ద్వారా ప్రస్తుతం ఉన్న వ్యవసాయ యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం నూనెలు లూబ్రికెంట్ల కొరత ఎరువులు, పురుగు మందుల కొరత తన్నుల కొద్ది ఉత్పత్తులను శీతీకరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాల వల్ల ఆహార ఉత్పత్తి తగ్గిందన్నారు. ఈ దిగ్బంధనం వల్ల సహకార సంఘాలు రైతులు వాడే యంత్రాల కోసం విడిభాగాలు ట్రాక్టర్లు హార్వెస్టర్లు ఇతర రవాణా సాధనాలు అందుబాటులో లేక వ్యవసాయం స్తంభించి పోయిందన్నారు. సాగులో లేని భూమిని ఉత్పత్తికి ఉపయోగించేందుకు వాడే ముడి పదార్థాలు లేక ఇతర ఉత్పత్తులు నిలిచి పోయాయని, క్యూబా నేడు అతి పెద్ద ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. దాదాపు మొత్తం ద్వీపంలోని 11 మిలియన్ల జనాభాలో 10 మిలియన్ల ప్రజలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అమెరికా ఈ దిగ్బంధనం యొక్క ప్రధాన లక్ష్యం ఆకలితో క్యూబా జనాభా మరణిస్తే ప్రజలు వారి అధికారాలకు వ్యతిరేకంగా తిరగబడతారని దుష్టపన్నాగం పన్నిన అమెరికా ఆశలు అడియాశలు చేస్తూ క్యూబా ప్రజలు తట్టుకొని అమెరికా వ్యతిరేకంగా నిరంతరం నిలబడరని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం క్యూబాకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, పోలే సత్యనారాయణ, కత్తుల యాదయ్య, కోట్ల అశోక్ రెడ్డి, కందుల అశోక్, నోముల యాదయ్య, వేములవెంకన్న, శంకర్, కొత్త అశోక్, బొట్టు రవీందర్, ఆవుల గిరి, బొడ్డుపల్లి సైదులు, నిరసనమెట్ల వెంకన్న, నరసింహ చంద్రం యాదయ్య, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే విస్తృత తనిఖీలు, పలు శాఖల అధికారులతో సమావేశాలు

-పేద ప్రజల నిత్యవసర రేషన్ గోదాం గిడ్డంగిని ఆకస్మిక తనిఖీ,పరిశీలన

-కల్యాణలక్ష్మి,షాధీముబారాక్ 90మంది లబ్దిదారులకు 1కోటి రూపాయల చెక్కుల ప ంపిణీ

-నియోజకవర్గంలోని అన్ని మండల విద్యుత్‌శాఖ అధికారులతో సమావేశాలు

-నియోజకవర్గంలో అన్ని మండల అభివృద్దే తన లక్ష్యంగా పనిచేస్తా

-దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్





**పెద్దఅడిశర్లపల్లి,(దేవరకొండ)అక్టోబర్29ప భాతవార్త:** దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, మంగళవారం నాడు దేవరకొండ పట్టణంలో పేద ప్రజలకు పంపిణీ చేసే నిత్యావసర రేషన్, బియ్యం గోదాం గిడ్డంగిని ఆకస్మిక తనిఖీ చేయడంతో పాటు పరిశీలించడం జరిగింది,గోదాంకు సంబం ధించిన వివరాలను పౌర సరఫరా అధికారులను అడిగి తెలుసుకున్నారు,గ్రామాలలో విద్యుత్ సమస్యలు రాకుండ ముందస్తుగానే దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబం ధించిన మండల విద్యుత్ శాఖ అధికారులతో సమా వేశాలు నిర్వ హించారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు, పేద ప్రజల నిత్యావసర సరుకుల పంపిణీ విషయంలో రేషన్ దుకాణాల నిర్వాహ కులు అవకతవకలకు పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీ సు కో వ డం జరుగుతుందని అన్నారు,ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్ని అన్నారు, గ్రామాలలోని రేషన్ నిర్వాహకులు ప్రజలకు అందుబాటులో ఉంటు సకాలంలో పంపిణీ చేసే విధంగా చూసు కోవాలన్ని అధికారులను ఆయన ఆదేశించారు, దేవరకొండ పట్టణంలోని వివిధ గ్రామాలకు చెందిన 90మంది లద్దిదారులకు మంజూరైన 1కోటి రూపాయల కల్యాణలక్ష్మి, షాధీముబారక్ పథకాల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు, అర్హులైన ప్రతి ఒక్కరు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను సద్వినియోగం చేసు కోవాలన్ని ఆయన అన్నారు,అన్ని మండలా ల్లోన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యలు లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు చూసుకోవాలన్ని ఆయన అన్నారు,రైతులకు, గ్రామాలలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేవిధంగా గ్రామాలలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆయన విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు,కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత 200యూనిట్లు కరెంట్‌ను అర్హులైన రేషన్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూసుకోవాలన్ని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా, కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు వల్లా నర్సింహ్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్‌గౌడ్ ,మాజీ ఎంపీపీలు జాని యాదవ్, భవాని పవన్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్ గోవర్ధన్‌రావు, మాజీ సర్పంచ్ రామస్వామి, సీనియర్ నాయకులు తిపర్తి రుక్మారెడ్డి, సమితిరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్రరాంసింగ్ నాయక్ కిన్నెర హరికృష్ణ, బాబురామ్‌నాయక్, రెవెన్యూ అధికారి రమణారెడ్డి, తహశీల్దార్ సంతోష్‌కిరణ్ డిఈ విద్యసాగర్, ఎడిఈ సైదులు, ఏఈలు మురళీకృష్ణ,రాజేష్,కావ్య, వినోద్, సాయిప్రకాష్, దేవోజీనాయక్, అస్లం తదితరులు పాల్గొన్నారు,

# పోలీస్‌స్టేషన్ తనిఖీచేసిన ఏసీపీ పార్థసారథి

**బచ్చన్నపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త :** బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌ను జనగామ ఏసీపీ పి.పార్థసారథి మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏసీపీ పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను, పోలీసు సిబ్బంది కిట్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు, రౌడీషీటర్లు, రోడ్‌ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించడం, కోర్టు పరిధిలో ఉన్న కేసులు తదితర విషయాల గురించి మాట్లాడారు. కార్య క్రమంలో నర్మెట సీఐ ఎం.అబ్బయ్య, ఎస్ఐ ఎస్.కె.హమీద్, హెడ్‌కానిస్టేబుల్ బి.నర్సి రెడ్డి, కానిస్టేబుళ్లు ఎండి.జమాలుద్దీన్, ఎన్.రాకేష్, వై.శ్రీనివాస్‌రెడ్డి, కె.సత్యనారాయణ, మహిళ కానిస్టేబుల్ పి.విద్యాలక్ష్మీ పాల్గొన్నారు.

## నల్లగొండ




# నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి శుభాకాంక్షలు తెలియజేసిన బొమ్మరబోయిన కేశవులు


**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**



నల్గొండ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇలా త్రిపాఠిని కలెక్టరేట్‌లో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మీ హయంలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. సమాచార హక్కు పరిరక్షణ, ఎలక్షన్ వాచ్ కమిటీ సమాచార హక్కు చట్టంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుందని వివరించారు. ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు ఎన్నికలలో అక్రమాలు నిరోధించేందుకు కృషి చేయడంతో పాటు ఓటర్ చైతన్య కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ తరపున పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి సభ్యులు మహేష్, సందీప్, అఖిల్, వెంకటేష్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నల్గొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**



వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 23 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) పథకం ద్వారా మంజూరు అయిన రూ. 7,18,000 విలువ గల చెక్‌లను మంగళవారం నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ పథకం నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందని చెప్పారు. ఈ పథకాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# బంధుమిత్రుల సమక్షంలో యువన్ అశ్రిత రిసెప్షన్ వేడుకలు

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విజయలక్ష్మి గార్డెన్స్‌లో మంగళవారం అంగరంగా వైభవంగా యువన్ ఆశ్రిత రిసెప్షన్ వేడుకలు నిర్వహించారు. నూతన వధూవరులను మాసారం మంగమ్మ ఎల్లయ్య, మాసారం రవి కల్పన, జనసేన దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి కొర్ర చందు నాయక్, సిలువేరు శ్రీధర్, ఖాజా మోహినోద్దీన్, గుండూరి రఘుకుమార్, రాము, సిద్ధూ తదితరులు రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన గుడిపల్లి మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

-త్వరలోనే ఏర్పాటు చేస్తానన్ని ఎమ్మెల్యే హామి

**పెద్దఅడిశర్లపల్లి,అక్టోబర్29,ప్రభాతవార్త:** గుడిపల్లి మండలం ఏర్పడి చాల మాసాలు గడుస్తున్నప్పటికి నేటి వరకు కూడ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అన్ని కార్యాలయలను దాన్యం కొనుగోలు కేంద్రం, గ్రామ పంచామతీలకు రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని గుడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం నాడు దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది,ఎమ్మెల్యే సానుకులంగా స్పందించి నూతన మండలంలో అన్ని ప్రభుత్వ కార్యలయలతో పాటు,మండల కేంద్రాన్నికి కావలసిన అన్ని సౌకరా ్యలను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్ని ఆయన హామి ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కాల దామోదర్‌రెడ్డి, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ సూరబోయిన శ్రీనివాస్ ముదిరాజ్,మార్కెట్ కమిటి డైరెక్టర్ భూతం సైదులు,కొమ్ముగిరిబాబు,చేగొండి రామలింగం,నడ్డింపల్లి మల్లేష్,గడ్డం లక్ష్మారెడ్డి,పోలే శ్రీనివాస్,యర్ర విజయ్‌కుమార్,పెరిక వెంకటయ్య,గోసంగి స్వామి,యూత్ కాంగ్రెస్ గుడిపల్లి మండల నాయకులు,యర్ర నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం కల్పించాలి

- డీఎంఅండ్‌హెచ్‌వో పుట్ల శ్రీనివాస్



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం కల్పించాలని డీఎంఅండ్‌హెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మంగళవార ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులతో గ్రామం, పట్టణం అనే తేడా లేకుండా ప్రజలు మంచం పడుతున్నారని గ్రామాలల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు బెంబేలెత్తిస్తున్నాయని రోడ్లు,కాలనీలు, మురికి కాలువలు నీటి నిల్వతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయన్నారు. సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు ప్రజలు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డు పొందే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ప్రజలకు సహకరించాలని తెలిపారు. వారి వెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, సీహెచ్‌వో సుగుణబాయి, సూపర్‌వైజర్ రాణి, ఫార్మాసిస్ట్ లక్ష్మయ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ హరీష్ పాల్గొన్నారు.

## విద్యుత్ పనులకు నిధులు మంజూరు

-అత్యవసర పనులకు మొదటగా ప్రాధాన్యత

-నియోజకవర్గంలో ఎక్కడ కూడా లోవోల్టేజీ సమస్య ఉండోద్దు

-నాణ్యమైన భద్రతతో కూడిన విద్యుత్ అందించడమే నా ప్రధాన కర్తవ్యం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** నాణ్యమైన భద్రతతో కూడిన విద్యుత్ అందించడమే నా ప్రధాన కర్తవ్యమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గ విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఎమ్మెల్యే బాలునాయక్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని అలా కాని పక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేశారు. లో వోల్టేజీ సమస్యలు తలెత్తకూడదని, తీగలకు అల్లుకున్న చెట్లను వెంటనే తొలగించాలని



ఆదేశించారు. 33కేవీ లైన్లు ఎప్పటికప్పుడూ పర్యవేక్షణ చేస్తూ ఉండాలి. ఈ కార్యక్రమంలో డీఈ విద్యసాగర్, ఏడీఈ సైదులు, సాగర్ రెడ్డి, చింతపల్లి ఏఈ మురళీకృష్ణ, దేవరకొండ ఏఈ రాజేష్, పీఏపల్లి ఏఈ కావ్య, చందంపేట ఏఈ వినోద్, నేరడుగొమ్ము ఏఈ సాయిప్రకాష్, మల్లేపల్లి ఏఈ దేవోజీ, డిండి ఏఈ అస్లం పాల్గొన్నారు.

## యువత భక్తి శ్రద్ధలు అలవరచుకోవాలి

-ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**పెద్దవూర, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** యువత భక్తి శ్రద్ధలు అలవర్చుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తలూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నులక సిద్ధార్థరెడ్డి ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో మధ్యాహ్నం అయ్యప్ప స్వాములతో కలిసి బిక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటు వంటి యువత , పెద్దలు స్వామివారి మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవంతుని ప్రార్థించడం వల్ల ఆయురారోగ్యాలు క్షేమంగా ఉంటాయన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నులక నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నులక శోభరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టే రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని కులస్తులను ఎస్సి 'ఎ' జాబితాలో చేర్చాలి

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నేతకాని కుల హక్కుల పోరాట సంఘం

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** నేతకాని కులస్తులను ఎస్సీ 'ఎ' జాబితాలో చేర్చాలని, నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం రముందు ఎస్సీ వర్గీకరణపై ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘం నాయకులు కావిరి చిన్ని కృష్ణ, కుమ్మరి చంద్రబాబుహాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేతకాని కులస్తులు సుమారు 25 లక్షల జనాభా కలిగి ఉందని, కుల గణన చేసి ప్రభుత్వం నేతకాని కులస్తులను ఎస్సీ 'ఎ' జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. బ్రిటీష్ కాలంలో బ్రిటీష్ వారు నేతకాని కులస్తులను కొండ గిరిజనులని పిలిచే వారని, అటవీ ఉత్పత్తులు తునికాకు, ఇప్పపూలు, కోపిరి చీపురులు మొదలగు అటవీ ఉత్పత్తులపై జీవనాధారం పొందే వారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జా డి భో జారావు, సమ్మయ్య, గోగు కొమరయ్య, జనగం నాగేష్, రాములు, రాజు, సారయ్య, చిన్ని, వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు




## చండూరు ఇంచార్జ్ ఆర్డీవోగా శ్రీదేవి

*చండూరు రూరల్,29అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు రెవెన్యూ డివిజన్ ఇంచార్జ్ ఆర్డీవోగా వి.శ్రీదేవి మంగళవారం బాధ్యతలు స్వీక రించారు. పులిచింతల ప్రాజెక్టు భూ సేకరణ విభాగంలో సహాయ కలెక్టర్‌గా పని చేసునతన్న ఈమె ఆర్డీవోగా ఇంచార్జ్ బాధ్య తలపై ఇక్కడకు వచ్చారు.చండూరు ఆర్డీవోగా పని చేసిన సుబ్రమణ్యం వనపర్తి రెవెన్యూ డివిజన్‌కు ఆర్డీవోగా బదిలీపై వెళ్లారు.

## టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

*చింతపల్లి,29అక్టోబర్,ప్రభాతవార్త:*




టిఎస్ యుటిఎఫ్ మండల మహాసభలు మండల అధ్యక్షడు జింకల సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కోశాధికారి నర్ర శేఖర్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి గ్యార నరసింహులు హాజరై విద్యారంగ సమస్యలపై చర్చించారు. రెండవసారి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.అనంతరం టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.టిఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల శాఖ నూతన అధ్యక్షులుగా సిలువేరు నారాయణ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కురంపల్లి) , ప్రధాన కార్యదర్శిగా ముసుగు ఆనంద్‌బాబు (మండల ప్రాథమిక పాఠశాల మల్లారెడ్డిపల్లి) ఉపాధ్యక్షులు వెంకటేశం, ఉపాధ్యక్షురాలు స్వర్ణకుమారి, కోశాధికారి ఇరిగి స్వామి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ మోహన ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములు, హనుమంతు, వెంకటేష్, కొండలు, చంద్రయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, టిఎస్ యుటిఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*మర్రిగూడ,29అక్టోబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలం తుమ్మడపల్లి గ్రామానికి చెందిన దాసరి జంగయ్య అనారోగ్యానికి గురికాడంతో ఆపరేషన్ చేసి కాలు తీసివేయడం జరిగింది. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను తుమ్మడవల్లి టిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు మంగళవారం పరామర్శించి మనోధైర్యం కలిగించారు.10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బాధితుడితో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించి భవిష్యత్తులో జీవనోపాధికి తనవంతు సహాయ సహాకారాలు అందిస్తామని హామిఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ అయిలి లక్ష్మి నరసింహగౌడ్,కొట్టం జంగయ్య యాదవ్, నామాపురం మాజి ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్ పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి పురస్కారం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త*

భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు ప్రథమ ఉప ప్రధాని మరియు హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతిని పురస్కరించుకుని హైద్రాబాదు చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో సూర్యాపేట జిల్లాకు చెందిన ప్రముఖ సాంస్కృతిక సాహిత్య సామాజిక సేవా సంస్థలు హోప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దూద వెంకన్న అధ్యక్షన సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారాలు 2024 కార్యక్రమం ఘనంగా నిర్వహించి నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సమాజ సేవకులు దైద నాగరాజు గత ఆరు సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక సేవలు ప్రజలకు అందించడం సమాజానికి ఎంతో స్ఫూర్తి దాయకం అని గుర్తించిదైద నాగరాజుకి సార్దర్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం అవార్డును అందజేశారు.ప్రతి రోజు వందల మంది పేదవారి ఆకలి తీరుస్తూ మహా పుణ్య కార్యంగా భావించి చేపట్టిన కార్యక్రమానికి ఇంతటి గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరంగా ఉందని అవార్డు గ్రహీత అన్నారు.కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత భారత వీరనారి ఝాన్సీ



లక్ష్మీబాయి వారసురాలు డా॥శాంతబాయి , గౌరవ అతిధిగా కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యులు తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షుడు డా॥నాలేశ్వరం శంకరం , ప్రత్యేక అతిధిగా నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వారసురాలు అమృతపూడి రేవతిలు అవార్డును అందజేశారు.నాగరాజుకు అవార్డు లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం




**కేతేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** విద్యార్థి దశలోనే బ్యాకింగ్ లావాదేవీలపై ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఏర్పరచుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్‌బిఐ ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ అడ్డు వెంకటయ్య అన్నారు. కొర్లపహాడ్ మోడల్ స్కూల్ నందు జరిగిన ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఎ. వెంకటయ్య పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రుణాలు, డిపాజిట్లు, ఆర్థిక క్రమశిక్షణ వల్ల ప్రజలు పొందే లాభాలు, ఆర్థిక సైబర్‌నేరాలు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రైవేట్ సంస్థల నుండి వ్యక్తుల నుండి రుణాలు తీసుకొని మోసపోవద్దని అన్నారు. సురక్షాభీమా యోజన, జీవన జ్యోతి, భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి అతి చౌక ధరలలో లభించే ఇన్సూరెన్స్ సౌకర్యం ఉపయోగించుకోవాలని సూచించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మాధవి ఉపాధ్యాయులు కర్ణాకర్, స్వామి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆలయ నిర్మాణాలకు సహకరించాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గ్రామ దేవతల పునర్ నిర్మాణానికి తమ సహకారం అందించాలని జిందాల్ కంపెనీ సంస్థను కోరిన ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు.మంగళవారం కంపెనీ మేనేజింగ్ సంస్థకు సంబంధించిన గుప్తా , నరేష్‌లను మర్యాద పూర్వకంగా కలుసుకుని సన్మానించిన నిర్మాణ కమిటి సభ్యులు గ్రామ దేవతల ఆలయాల పునర్ నిర్మాణానికి ఆర్థికంగా గానీ వస్తు రూపేనా కానీ సహాయ సహకారాలను అందించాలని కోరారు.కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పాలకూరి మల్లయ్య గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా మంగళవారం ఆ గ్రామ గౌడ సంఘం నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గౌడ సంఘం తరుపున మల్లయ్య భార్యకు రూ. 21,200 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు ఉయ్యాల నాగరాజు గౌడ్, ఉయ్యాల పెద్ద వెంకటయ్య, ఉయ్యాల లింగస్వామి, సుంకరి శేఖర్, ఉయ్యాల లింగస్వామి, ఉయ్యాల నరసింహ, సుంకరి నరసింహ, మాదగోని వెంకటేష్ గౌడ్, ఉయ్యాల నరేష్, ఉయ్యాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆయుర్వేద దినోత్సవ వేడకలు

*చిట్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ నిపుణులు గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు ఆయుర్వేద పోషకాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను వివరించారు. ఆయుర్వేద వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో లావణ్య కుమారి, సూపర్వైజర్ సునీత, ఎన్జీవో అశ్రుత, సీఎస్ డబ్ల్యూ ధనమ్మ, కో ఆర్డినేటర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా లక్ష్మమ్మకు నివాళులర్పించిన మాజీ ఎంపిటిసి

*నకిరేకల్ 29 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన జిల్లా రాములు సతీమణి జిల్లా లక్ష్మమ్మ అనా రోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గ్రామ మాజీ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మి వెంకన్న. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు సిల్వర్ ప్రభాకర్, సీనియర్ ఎంపిటిసి గోనే నరసింహరావు, నాయకులు డీలర్ వెంకన్న, మాచర్ల సుదర్శన్, జిల్లా డాకయ్య, డీలర్ సీనయ్య, జిల్లా ప్రభాకర్, గాదే శీను, జిల్లా సందీప్, గాదె రాజు, మాగి మల్లయ్య, కందికంటి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ కాలు అమర్చిన లైన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్టు సికింద్రాబాద్ వారు

*నకిరేకల్ 29 ప్రభాతవార్త*



శాలిగౌరారం మండలం వల్లాల గ్రామానికి చెందిన షేక్ యాకుబ్ అలీ షుగర్ వ్యాధి తన కాళ్లు కోల్పోయిన సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ చారిటబుల్ ట్రస్టు సహాకారంతో జిల్లా 320బి గవర్నర్ లయన్ రాజేంద్రప్రసాద్, డిసి లయన్ పూజా ఛబ్రియా, ట్రస్టీ లయన్ కిషోర్ ఛబ్రియా (లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ చారిటబుల్ ట్రస్టు) అధ్యక్షురాలు లయన్ పర్వీన్ కౌర్, లయన్ అశోక్ రావిరాల సమన్వయంతో వల్లాల కృత్రిమ కాలు అందించడం జరిగింది.

## పదవి విరమణ సందర్భంగా లాజరస్‌కు సన్మానం

*కేతేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*



జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లి హెడ్‌మాస్టర్ కందుల లాజరస్ ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమం కేతేపల్లి పాఠశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియన్ ఉపాధ్యాయులు యానాల నర్సిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల వైస్ ఛైర్మన్ సుశీల మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో లాజరస్ బంధుమిత్రులు ఉపాధ్యాయ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని పదవీ విరమణ కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. లాజరస్ ఉపాధ్యాయ వృత్తిలో 41 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎంతో మంది పేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చినందుకు మండల విద్యాశాఖ తరపున మండల విద్యాధికారి రాజేంద్రప్రసాద్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం హర్షనీయం

### ...కోడి శ్రీనివాసులు

*చండూరు,29అక్టోబర్,ప్రభాతవార్త:*

అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద మహాత్మాగాంధీ విగ్రహం హైదరాబాద్‌లోని బాపు ఘాట్‌లో ఏర్పాటు చేయనున్న సిఎం రేవంత్‌రెడ్డికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ఆలోచనా విధానాన్ని ప్రతిబింబించేవిధంగా ప్రపంచంలో అతి పెద్ద మహాత్మాగాంధీ విగ్రహం నిర్మిస్తామని సిఎం నిర్ణయించడం హర్షనీయమని అన్నారు. రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ఆమోదంతో ఈ నిర్ణయానికి సంఘీభావంగా గాంధీజీ విద్యాసంస్థలయందు మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాఠశాల క్యాంపస్‌లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బాపూజీ చూపించిన సత్యం,అహింసామార్గాల్లో భావి తరాలు నడవాలని,సుస్థిర విద్య,వైద్యం,సేంద్రీయ వ్యవసాయం ,ఇంధన వనరులు, పరిశ్రమల స్థాపన ద్వారా సంపూర్ణ గ్రామ స్వరాజ్యం,రామరాజ్యం సాధించాలని ,తద్వారా గాంధీజీ కలలుగన్న అవినీతిరహిత భారతదేశాన్ని నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు.గాంధీజీ భారీ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హర్షధ్వానాలతో అధ్యాపకులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ డా.గున్నా రాజేందర్‌రెడ్డి సూచన మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని కోడి శ్రీనివాసులు అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి,కందుల కృష్ణయ్య,పులిపాటి రాధిక, పాలకూరి కిరణ్ , ఇతర అధ్యాప బృందం పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

### -సన్నాలకు రూ. 500 బోనస్

### -ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి

*రాజాపేట, అక్టోబర్ 29 (ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 చెల్లించనుందని, నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధరను రైతులు పొందాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి వరకు రాజాపేట మండలంలోని రాజాపేట, రేణిగుంట, పాముకుంట, సింగారం,కుర్రారం, పారుపల్లి, బొందుగుల, సోమారం,దూది వెంకటాపురం, రఘునాథపురం, చల్లూరు, బేగంపేటలలో ధాన్యం కొనుగోలు సెం టర్లను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిలువేరు బాలరాజుగౌడ్, మాడోత్ విటల్ నాయక్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గౌటే లక్ష్మణ్, పిఏసిఎస్ డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, భిక్షపతి గౌడ్, నర్సింలు, నర్సింగ్, కృష్ణ, నాగరాజు, రాజాపేట రైతు సమన్వయ సమితి కమిటీ చైర్మన్ దాచేపల్లి శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసీలు, ఏవో పద్మజ, ఏఈవోలు , పిఏసిఎస్ సిబ్బంది, సెక్రటరీ సిల్వేరు శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డికి రైతులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, నవీన్‌కుమార్, నగేష్, రమేష్, ఇంజ నరేష్, బాల నర్సయ్య, కేదారి గౌడ్, బాలయ్య, శ్రీశైలం, రాజు, సిద్దులు, సత్యనారాయణ, ఉప్పలయ్య, గౌర బక్కులు, రంగా, నరేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులను సత్కరించారు.



## మోత్కుపల్లి నవీన్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు ప్రధానం

*రాజాపేట, అక్టోబర్ 29 (ప్రభాతవార్త :*

రాజాపేట మండలానికి చెందిన మోత్కుపల్లి నవీన్‌కుమార్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపికై అం దుకున్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నాయకులుగా జీవితాన్ని మొదలు పెట్టి ప్రజా ఉద్యమకారుడిగా, దళిత చైతన్య వేదికల ద్వారా దళిత బహుజన ఉద్యమాలు చేస్తూ ప్రజలతో మమేకమై ప్రజల కోసమే తన జీవితాన్ని పెట్టి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అనేక త్యాగాలు చేసిన పారుపల్లి వాసి మోత్కుపల్లి నవీన్‌కుమార్‌ని జాతీయ అవార్డు వరించింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ రాష్ట్ర స్థాయి మహాసభలో ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, బహుజన సాహిత్య అకాడమి అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మోత్కుపల్లి నవీన్‌కుమార్ మాట్లాడుతూ...అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడి జీవితం త్యాగం చేసిన అంబేద్కర్ తనకు స్ఫూర్తి అని, ప్రజల సమస్యలపై తాను పడిన శ్రమనే ఈ అవార్డు రూపంలో గౌరవం దక్కిందని, ఈ అవార్డు అందుకోవడంతో తన బాధ్యత మరింత పెరిగిందని, ఇంకా ప్రజల నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత మోత్కుపల్లి నవీన్‌కు రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, గౌరవ అధ్యక్షులు పెంట రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కోశాధికారి కనుకుంట్ల శేఖర్, సంయుక్త కార్యదర్శి బాలరాజు, మండల ప్రెస్ ఫోటోగ్రాఫర్ జర్నలిస్టు బీర్ల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.. చైర్మన్

*ఆలేరు (ప్రభాతవార్త):*

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాక, మనిషికి మనిషికి ప్రేమ అనురాగాలు పెంచుతాయని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో స్థానిక జడ్పీహెచ్‌ఎస్ హై స్కూల్ ఆవరణంలో మొరిగాడి నరసయ్య స్మారక క్రీడోత్సవాలు పురస్కరించుకొని, యాదాద్రి జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన అండర్ 14 బాలబాలికలు కబడ్డీ పోటీలను ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన వెలిగించారు. అనంతరం క్రీడలను ప్రారంభోత్సవం చేసి, చైర్మన్ మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారని, ఇటువంటి క్రీడలను ఎల్లప్పుడూ నిర్వహించిన తాను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, ఫిజికల్ డైరెక్టర్ గడసంచల మధుసూదన్, జోసఫ్, భాస్కర్, ఉపాధ్యాయులు మేఘరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఆసుపత్రి నుంచి తప్పించుకున్న రిమాండ్ ఖైదీ

### -చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

### -సంఘటనను గోప్యంగా దాచిన జైలు అధికారులు

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

పోలీసుల కళ్ళు గప్పి సబ్ జైలు రిమాండ్ ఖైదీ తప్పించుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే భువనగిరి పట్టణ కేంద్రానికి చెందిన మహమ్మద్ ఖాజా ఖాన్ అనే నిందితుడు ఒక కేసులో నిందితునిగా ఆరోపణలు ఎదుర్కొంటూ భువనగిరి సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా వెళ్లారు. ఈనెల 22న ఖాజా ఖాన్ తనకు కడుపునొప్పి వస్తుందని జైలు సిబ్బందికి తెలపగా వైద్య పరీక్షల నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి జైలు వార్డెన్ సంజీవ, జైలు వాచ్ కానిస్టేబుల్ ప్రవీణ్‌లు బైక్‌పై తీసుకువెళ్లారు. ఈ క్రమంలోనే పోలీసుల కళ్లుగప్పి ఆసుపత్రి నుంచి రిమాండ్ ఖైదీ పరారు అయ్యారు. అప్రమత్తమైన డ్యూటీలో ఉన్న పోలీస్ సిబ్బంది నిందితుడిని వెంబడించి చాకచక్యంగా పట్టుకున్నారు. అయితే, విషయం ఎక్కడా బయటకు పొక్కుండా పోలీసులు జాగ్రత్తలు పాటించారు. అనంతరం రిమాండ్ ఖైదీని గుట్టుచప్పుడు కాకుండా భువనగిరి సబ్ జైలుకు తరలించినట్లు సమాచారం. కాగా తప్పించుకున్న ఖాజా ఖాన్ పట్ల ఆగ్రహంతో ఉన్న జైలు సిబ్బంది తప్పించుకొని పరారైన ఖైదీకి దేహశుద్ధి చేసినట్లు సమాచారం. రిమాండ్ ఖైదీ తప్పించుకొని పరారవుతున్న విషయాన్ని ఓ అజ్ఞాత వ్యక్తి తన మొబైల్లో రికార్డ్ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఎట్టకేలకు ఖైదీ తప్పించుకున్న విషయంతో పాటు వాస్తవ సంఘటనలు వివరాలు జైలు ఉన్నతాధికారులకు తెలియడంతో శాఖా పరమైన విచారణ జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆసుపత్రికి తీసుకెళ్లిన ఖైదీపై నిరంతరం నిఘా పెట్టాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంపై పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. జైలు ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

## పదవీ విరమణ పొందిన ఎస్ఐని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

జిల్లా పోలీసు కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్ఐగా పనిచేస్తున్న షేక్ సైదాని పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో 40 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. మీ యొక్క సేవలు అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమని పదవి విరమణ అనంతరం ఆయు రారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. అనంతరం వారికి అందాల్సిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఆర్ఐ సంతోష్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై పోరాటానికి సిద్ధంకావాలి... ఎమ్మార్పిఎస్

*మర్రిగూడ,29అక్టోబర్,ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురాకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగ జాతికి ద్రోహం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్‌మాదిగ,ఇరిగి శ్రీశైలం మాదిగలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా తిరుమలేష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతికి ద్రోహం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీవర్గీకరణ అమలు చేయకుండానే ఉద్యోగాల భర్తీ చేస్తుందని ప్రభుత్వ వైఖరిని ఎదుర్కోవడానికి మాదిగ, ప్రజలను సిద్ధం చేయడంకోసం మాదిగ ధర్మ యుద్ధ మహాసభలలో భాగంగా నవంబర్ 4న నల్లగొండ జిల్లా కేంద్రం జెఎస్ఎం ఫక్షన్ హాల్‌లో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా,మండలంనుండి పెద్ద ఎత్తున తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్‌మాదిగ, నాయకులు కూరుపాటి శంకర్‌మాదిగ,ఎమ్మార్పిఎస్ నాయకులు ఆకారపు యేసుమాదిగ, మైలారపు రాజు మాదిగ, బూసిపాక నరేష్ మాదిగ, జోగి యాదయ్య మాదిగ, జిల్లా విజయ్, పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి: ఎజిఓ లింగయ్య

### -ముగిసిన జిల్లా స్థాయి క్రీడలు

మిర్యాలగూడ, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మహాత్మాజ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల ఏజిఓ లింగయ్య అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో గల దామరచర్ల బిసి గురుకుల బాలికల జిల్లా స్థాయి క్రీడలు మంగళవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వివిధ క్రీడాంశాలలో తమ ప్రతిభచాటి స్నేహ సంబంధాలను పెంపొందించుకోవాలన్నారు. ఈనెల 23 నుండి 29 వరకు నిర్వహించిన ఈ క్రీడల్లో జిల్లాలోని 12 గురుకుల పాఠశాలలకు చెందిన 14 జట్లు పాల్గొనగా వాలీబాల్, కబడ్డీ విభాగంలో దామరచర్ల, వాలీబాల్ విభాగంలో అనంతగిరి, చదరంగంలో చందుపట్ల జట్లువిజయం సాధించగా వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి,వైస్ ప్రిన్సిపల్ సరిత, పిడి ఇందిరారెడ్డి,టడబ్బు అనూష, నాగలక్ష్మి, సరిత, రజిత, పిఇటి శాంతి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## ట్రస్మా మిర్యాలగూడ నూతన కార్యవర్గం

### -డివిజన్ అధ్యక్షులుగా శ్రీనివాసాచారి, పట్టణ అధ్యక్షులుగా వరప్రసాద్

మిర్యాలగూడ, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)

తెలంగాణ రికగ్నైజ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) మరోసారి శ్రీసాయి టెక్నోస్కూల్ ప్రిన్సిపల్ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులుగాకందాల శ్రీనివాసాచారి, పట్టణ అధ్యక్షులుగా వరప్రసాద్‌లు ఎన్నికయ్యారు. పట్టణంలోని లోటస్ హైస్కూల్‌లో టస్మా పట్టణ, డివిజన్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) పాల్గొని డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్‌చారి, పట్టణ అధ్యక్షులు బొద్దుపల్లి వరప్రసాద్, సెక్రటరీ ఒరుగంటి శ్యామ్‌సుందర్,ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాయి శ్రీనివాస్, ట్రస్మా స్టేట్ కో-ఆర్డినేటర్‌గా వంగాల నిరంజన్‌రెడ్డి, ట్రస్మా గౌరవ అధ్యక్షులుగా కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులుగా అల్లుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చైతన్యస్కూల్ కరస్పాండెంట్ అర్.నర్సిరెడ్డి, భారత్ హైస్కూల్ ప్రిన్సిపల్‌ఖాన్, కాకతీయ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ వెంకట్, చార్లెస్, శ్రీధర్‌రెడ్డిలతో పాటు ట్రస్మా స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగరాజు, డిస్ట్రిక్ట్‌సెక్రటరీ జి.రవీందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ సలీం, ఎస్‌పిఆర్‌స్కూల్ అయ్యన్నలను శాలువాలు పూలమాలలతో ఘనంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు లావూరి బాలు, మాలోతు బాలాజీనాయక్, ఎంఇఒ వెంకన్న పాల్గొన్నారు.




## హామీలు అమలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం

### పాలనలో..విద్యుత్‌చార్జీల పెంపు లేదు...

### -ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)

అమలుకు నోచుకోని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డులోని అయన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూముఖ్యంగా ముఖ్యమంత్రి అనుభవ, అవగాహన రాహిత్యం అనాలోచిత నిర్ణయాలు స్పష్టంగా కనబడుతుందని, హామీల అమల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని, జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది రేవ్ పార్టీ కాదు ఫ్యామిలీ పార్టీ అన్నారు. రాజధానిలో నిషేధ అజ్ఞలు అమలు చేయడం చూస్తుంటే లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విద్యుత్ సంస్థలతో బిఆర్ఎస్ నాయకులు చర్చల వలన విద్యుత్ చార్జీల పెంపుపై వెనక్కి తగ్గారని పేర్కొన్నారు. ఇది నైతికంగా బిఆర్ఎస్‌విజయమని, అధికార పార్టీకి ఇది చెంపపెట్టు అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే రోడ్లపైకి



వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని, రాష్ట్ర మంత్రులమధ్య సమన్వయం లోపంతో పాలన మొండికేసిందన్నారు. హైడ్రా అనేది అనాలోచిత చర్యని హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇల్లుపడగొట్టి..పెద్దోడికి నోటీసులు ఇస్తుందన్నారు.

## ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు చేయాలి

### -మోడి ప్రభుత్వంపై దేశ ద్రోహం కేసు పెట్టాలి: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)

పేద ప్రజల కనీస అవసరాలు అమలు చేయకుండా ప్రజలపై మోడి ప్రభుత్వం బారాలు మోపుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో గొర్ల ఇంద్రారెడ్డినగర్‌లోసిపిఎం మండల 8వ మహాసభ పొదిల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూదేశంలో శవాలను పీక్కుతినే పరిస్థితులు వచ్చాయంటే ప్రభుత్వాల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. దేశంలో కోటి85లక్షల కోట్ల రూపాయలు అప్పు ఉందని, రాష్ట్రంలో 7.50లక్షల కోట్లు అయిందని వీటన్నిటిని పరిగణంలోకి తీసుకుంటే ప్రతి మనిషిపై మూడులక్షల అప్పు ఉందని, అందరికి ఉచిత విద్య, వైద్యం ఉపాధి ఉండాలని ఇల్లు కనీస అవసరాలు కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపైఉందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కారించాలని, దేశ ప్రజల సంపదను బడాబాబులకు అప్పజెప్పిన మోడి ప్రభుత్వంపై దేశ ద్రోహంకేసు పెట్టాలని కోరారు. ప్రజల గొంతుకగా కమ్యూనిజం నిలబడుతుందని, అ సైనం అశయం కమ్యూనిస్టులకే ఉందన్నారు. సిపిఎంజిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ విధానాలు సిద్ధాంతాలను ప్రజలకు తీసుకెళ్లి రాజకీయంగా చైతన్య పరచాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,నూకల జగదీష్, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, అయూబ్, చౌగాని సీతారాములు, వినోద్‌నాయక్, ఎండి అంజాద్, సీనియర్ నాయకులు రామ్మూర్తి, మాజీ వైస్‌ఎంపిపి గోవర్ధనా, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు




## జిల్లా కలెక్టర్ ఆఫీసుకు బైక్ ర్యాలీ...కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

### తిరుమలగిరి బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట ఆర్టీసి డిఎంను కలిసి వినతిపత్రం ఇచ్చిన సంఘం నాయకులు

తిరుమలగిరి 29 (ప్రభాతవార్త)

తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేపట్టాలని తిరుమలగిరి మండల కేంద్రం నుండి సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంకు బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు బస్ డిపో నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం ఇచ్చి అనంతరం



తిరుమలగిరి బస్ డిపో కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడుతూ తిరుమలగిరి నుండి సూర్యాపేట జిల్లా కలెక్టర్ వరకు బైక్ ర్యాలీపై సూర్యాపేట కలెక్టర్ ఆఫీస్ వెళ్లి తిరుమలగిరి బస్ డిపో నిర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కావడానికి వీలుగా ఉంటుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ మరియు వరంగల్ జిల్లాల కొన్ని మండల ప్రజలందరికి ప్రయోజకరంగా ఉంటుందని వాటితో



పాటు ఆర్టీసీ కూడా ఆదాయం పెరిగే అవకాశం ఉందని ఈ విషయాన్ని సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయాలని బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య కోరారు. తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయకపోతే నవంబర్ 1వ తేది నుండి 11వ తేది వరకు బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో బస్ డిపో నిర్మాణం చేపట్టాలని తిరుమలగిరి పరిసర ప్రాంత ప్రజలను సమీకరించి రిలే నిరహార దీక్షలు చేపడతామని దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య, పాష, వేల్పుల లింగయ్య, కొండ సోమయ్య, చిలకల రమేష్, వేల్పుల కుమార్, రూపని వెంకన్న, ఎవరెస్టు యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కట్కూరి ఉపేందర్, వంగూరి మల్లేష్, బెల్లి కొమురయ్య, కడారి లింగయ్య, చిత్తలూరు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

### - జర్నలిస్ట్ వెచ్చ సందీప్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి


హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న అన్ని రంగాల జర్నలిస్ట్‌లకు రక్షణ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (143) నియోజకవర్గ అధ్యక్షులు దుగ్గి ఉపశ్రీ అన్నారు. నియోజకవర్గంలోని పాలకీడుకు చెందిన 6 టివి రిపోర్టర్ వెచ్చా సందీప్‌పై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రధా న రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించి అనంతరం జర్నలిస్ట్ నాయకులు కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి, హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దుగ్గి ఉపశ్రీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జర్నలిస్ట్‌లపై దాడి చేస్తే కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తం గా అనేక చోట్ల జర్నలిస్ట్‌లపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందుతున్నాయన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్, అసెంబ్లీలో జర్నలిస్ట్‌ల రక్షణ కోసం చట్టాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు దొంతగాని రా జా రమేష్, త్రిపురం రమేష్‌రెడ్డి, వట్టికూటి మహేష్, జట్టి తేజస్, పండ్ల నాగరాజు, దేవరం వెంకటరెడ్డి, కాంపాటి సందీప్, జయరాజు, వి 6 నరేష్, కీతా రామనాథం, రాం ప్రసాద్, జానీపాషా, నాగుల్‌మీరా, ఆత్కూరి వెంకటేష్, ఇట్టిమళ్ల రామకృష్ణ, నరేందర్, పెందుర్తి సతీష్, నక్కా నరేష్, బండి నాగేశ్వరరావు తదితరు లు పాల్గొన్నారు.

# హామీలు అమలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం

## పాలనలో..విద్యుత్‌చార్జీల పెంపు లేదు

### -ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి



*మిర్యాలగూడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త*

అమలుకు నోచుకోని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డులోని అయన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా ముఖ్యమంత్రి అనుభవ, అవగాహన రాహిత్యం అనాలోచిత నిర్ణయాలు స్పష్టంగా కనబడుతుందని, హామీల అమల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని, జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది రేవ్ పార్టీ కాదు ఫ్యామిలీ పార్టీ అన్నారు. రాజధానిలో నిషేద అజ్ఞలు అమలు చేయడం చూస్తుంటే లా అండ్ అర్డర్ పూర్తిగా విఫలమైందని అరోపించారు. విద్యుత్ సంస్థలతో బిఆ ర్ఎస్ నాయకులు చర్చల వలన విద్యుత్ చార్జీల పెంపుపై వెనక్కి తగ్గారని పేర్కొన్నారు. ఇది నైతికంగా బిఆర్ఎస్ విజయమని, అధికార పార్టీకి ఇది చెంపపెట్టు అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సి న పోలీసులే రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సి న పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని, రాష్ట్ర మంత్రులమధ్య సమన్వయం లోపంతో పాలన మొండికేసిందన్నారు. హైడ్రా అనేది అనాలోచిత చర్యని హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇల్లుపడగొట్టి..పెద్దోడికి నోటీసులు ఇస్తుందన్నారు.

# స్కాలర్‌షిప్‌ల విడుదల కోరుతూ అర్ధనగ్న ప్రదర్శన

*మిర్యాలగూడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త*




రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఉన్న స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐవిద్యార్థి సంఘం అధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయకార్యదర్శి కుర్రా సైదానాయక్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే మెస్ చార్జీలు పెంచి 8వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పేద వద్యార్థుల పట్ల శ్రద్ధ వహించితక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలను, ఎంపిలను మంత్రుల ఇండ్లుముట్టడి కార్యక్రమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జగన్‌నాయక్, కార్యదర్శి న్యూమన్, వీరన్న, సూర్య, వెంకటేష్, సర్ధార్, జగన్, జగదీష్, చంద్రబోస్, లెనిన్, మణి, సంతోష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వాయికి కన్నీటి వీడ్కోలు

## - బాధాతప్త హృదయాలతో అంతిమయాత్ర

*నేరేడుచర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త*



అజాత శత్రువు, ఆధ్యాత్మికవేత్త, సేవాతత్పరుడు, పట్టణ ఆర్యవైశ్య సంఘం, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాల్వాయి రమేష్‌కు నేరేడుచర్ల పట్టణ ప్రజలు మంగళవారం కన్నీటి వీడ్కోలు పలికారు. స్థానిక శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త పాల్వాయి రమేష్ సోమవారం ఆలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం అనంతరం గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. కుటుంబ సభ్యులు, బంధువులు, రాజకీయాలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలనాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘం, వాసవి వనితాక్లబ్‌ల సభ్యులు, వ్యాపారులు, చిన్ననాటి సే స్నహితులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని రంగాల ప్రజలు ఆయన గృహం నుండి ప్రారంభమైన అంతిమయాత్రలో బాధాతప్త హృదయాలతో వీడ్కోలు పలికారు. అంతిమయాత్ర ప్రారంభం నుండి స్మశాన వాటిక వరకు బరువెక్కిన హృదయాలతో వీధుల్లో కిక్కిరిసిపోయిన ప్రజలు చివరి చూపు చూపి విలపించారు. ఈ అంతిమయాత్రలో మిర్యాలగూడ మాజీ శా సన సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపిపిలు పారేపల్లి శేఖర్‌రావు, చిన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ జడ్పీటిసిలు అన్నపురెడ్డి నారాయణరెడ్డి, రాపోలు నర్స య్య, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్‌రావు, మాజీ సర ్పంచ్‌లు కొణతం సత్యనారాయణరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, సుంకర క్రాంతికుమార్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, టియుడబ్ల్యుజె జాతీయ కౌన్సి ల్ సభ ్యుడు చలసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరబండి సురేష్‌బాబు, మున్సి పల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, సిఐ దొంగరి వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ నరేష్, టిడిపి అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, జంగారావు, ఎం.శ్రీనివాసరావు, పి.కృష్ణమూర్తి, రామచ ంద్రరావు, శేఖర్, నాగమాధవరావు, కె.అన ంత ప్రకాష్, వెంకటయ ్య, శ్రీను, లక్ష్మణ్, పుల్లయ్య, నటరాజ్, సుబ్బారావు, పాండునాయక్, సైదులు, పెద్ద సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు అక్టోబర్ 29 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, తమలపా కులతో సహస్రనామ అర్చనలు, అభిషేకములు, పారాయణములు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్య ంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శన ం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెం కట ప్రసాదాచార్యులు, చెటూ ్లరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన నమిల కేదారి గౌడ్

*రాజాపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతోడి.ఎం.ఎఫ్.సి నిధుల ద్వారా మంజూరి అయిన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు నమిల కేదారి గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు పాల్గొన్నారు.






# సందీప్‌ని పరామర్శించిన వీహెచ్‌పి నాయకులు

*మిర్యాలగూడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త*



అయ్యప్ప దీక్షలో ఉన్న వ్యక్తిపై కత్తులతో దాడి చేయడం అమానుషమని విశ్వహిందూ పరిషత్ జాతీయ మీడియ అధికారప్రతినిధిడాక్టర్ రావినూతల శశిధర్, మామిడి సత్యనారాయణయాదవ్‌లు అన్నారు. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్‌పహాడ్ దుర్గా వద్ద దాడిలోగాయపడి మిర్యాలగూడలో చికిత్స పొందుతున్న అయ్యప్ప మాల ధరించిన సందీప్‌ని మంగళవారం పరామర్శించారు. దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌గాంధీ, బాలా వెంకటేశ్వర్లు, కనపర్తి రాంప్రసాద్, మాలోతు అరుణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా జట్టు విజయం

*మిర్యాలగూడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త*



ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో జరుగుతున్న సీనియర్ ఇంటర్ డ్రిస్టిక్ట్ వన్డే లీగ్ టోర్నమెంట్‌లో భాగంగామంగళవారం నల్లగొండ-అచ్చంపేట జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో నల్లగొండ జట్టు విజయ విజయం సాధించినట్లు జిల్లా కోచ్‌కావలి వెంకన్న తెలిపారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన అచ్చంపేట జట్టు 13.2 ఓవర్లలో 61 పరుగులకే అలౌట్ కాగా 7.1. ఓవర్లలోనేవికెట్ నష్టపోకుండా నల్లగొండ జట్టు లక్ష్యాన్ని చేధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ముజాఫర్, సాయికృష్ణ, శంకర్, రాజు, నాయుడు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయశాఖ అధికారి

*రాజాపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలోని ఎరువుల దుకానాలను మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోపాల్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పాస్ మిషన్, స్టాక్ రిపోర్టు, యూరియా, డిఏపి నిల్వలను బేరీజు చేశారు. దుకాణం యజమానులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. నిబంధనల ప్రకారం ఎరువుల దుకాణాలు కొనసాగించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంట రాజాపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ ఉన్నారు.



## విద్యుత్ భారాన్ని ఆపడంలో బిఆర్ఎస్‌పార్టీ విజయం సాధించినందుకు నాయకుల సంబరాలు

**నూతనకల్,29అక్టోబర్,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేయాలనుకున్న 18,800కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజల తరుపున సంబరాలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపుమేరకు తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మొగుళ్ల వెంకన్న, నాయకులు బత్తుల



విద్యాసాగర్, మూరగుండ్ల సైదులు, ఉప్పల వీరయాదవ్, ఏనుగు లింగారెడ్డి, వీరమల్ల యాదగిరి, ఇమ్మిరెడ్డి రవి,కరుణాకర్ రెడ్డి, సంపత్,సురేందర్, వెంకటాచారి, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష

**ప్రభాతవార్త, సూర్యాపేట :**
పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్లు విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులో మంగళవారం ఫీజ్ దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు వందలాది మంది విద్యార్థులు పలు కళాశాలల యాజమాన్యాలు, లెక్చరర్లు, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు అందజేయాల్సిన ఉపకార వేతనాలు వేలాది కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల చదువులతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ మెస్ కాస్మోటిక్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులను విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. విద్యార్థులను విద్యారంగాన్ని విస్మరించిన గత ప్రభుత్వాన్ని విద్యార్థి లోకం పాతాలానికి తొక్కిందని అదే దారిలో పయస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించే అంతవరకు విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. ప్రభుత్వ పెద్దలు రాజకీయాలకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యార్థుల సంక్షేమానికి ఇవ్వడం లేదన్నారు. ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్ మంత్రి ఉన్నాడు. తప్ప విద్యాశాఖకు మంత్రి లేరని ఎద్దేవా చేశారు. స్కాలర్‌షిప్ విడుదల



కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు కళాశాలల ను నడపలేమని చేతులెత్తేస్తున్నారని, దీని ద్వారా విద్యార్థులు రోడ్డుమీదికి వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే విద్యార్థుల స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్లు విడుదల చేయాలని విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్యా వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, పులుసు శ్రవణ్, సంతోష్, మీరజ్ మనోహర్ శివ గోపి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**పలువురు మద్దతు, సంఘీభావం :**
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు దీక్షకు సాయి త్రివేణి డిగ్రీ కళాశాల ఛైర్మన్ పెసరగ జనార్ధన్,ప్రైవేట్ డిగ్రీకళాశాలల జిల్లా కార్యదర్శి మైలార్శెట్టి సైదారావు, స్పందన డిగ్రీ యాజమాన్యం సిబ్బంది తీకుల శ్రీనివాసరెడ్డి, ఆర్‌కెయల్‌కె మేనేజింగ్ డైరెక్టర్ త్యాగరాజు, మహర్షి డిగ్రీకళాశాల యాజమాన్యం నగేష్ రవికుమార్, సాయి గౌతమి యాజమాన్యం తీకుల సోమిరెడ్డి భగవాన్ రెడ్డి లక్ష్మయ్య, శ్రీ మేధా ఛైర్మన్ నాగేశ్వరరావు, సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భాషపంగ సునీల్, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామన్నపేట, అక్టోబరు29 ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన మహిళా కాంగ్రెస్ కార్యకర్త గొరిగె పద్మ గుండెపోటుతో మృతి చెందగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోదాసు పృధ్వీరాజ్, కోట సుధాకర్, మోటె రమేష్, గొలుసుల ప్రసాద్, లెంకల ప్రవీణ్, గోదాసు శ్రీను, మహ్మద్ రిజ్వాన్, భైరబోయిన శోభ, సుబ్బు, రాజు, కళ్ళెం ధర్మానంద్ పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నూతనకల్,29అక్టోబర్,ప్రభాతవార్త:**
మండల కేంద్రానికి చెందిన జూలూరు వెంకన్న ఇటీవల మృతి చెందగా, అతని కుమారుడు జూలూరి అనిల్ మిత్రులైన శ్రీమాత యూత్ సభ్యులు వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యంతోపాటు 14వేల రూపాయలను ఆర్థిక సహాయంగా మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారగాని రమేష్,బొద్దుపల్లి ఉదయ్,కాముని కిరణ్‌కుమార్, గడ్డం మహేష్,మారగాని మహేష్, బత్తిని మనోజ్,కనకటి ప్రవీణ్, గొడుగు మహేష్,మృతుని కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.


## సందీప్‌ను పరామర్శించిన విశ్వహిందు పరిషత్ నాయకులు

**పాలకీడు అక్టోబర్ 29 ప్రభాతవార్త**
సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో జాన్‌పహాడ్ దర్గా దగ్గర అయ్యప్ప మాలధారణలో ఉన్న వెచ్చ సందీప్‌పై జరిగిన హత్య ప్రయత్నం సంఘటన గురించి తెలిసిన వెంటనే విశ్వహిందు పరిషత్ జాతీయ మీడియా అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్, మామిడి సత్యనారాయణ, ప్రేమ్‌గాంధీ, బాల వెంకటేశ్వర్లు, కనపర్తి రాంప్రసాద్, మాలోతు అరుణ్, పుల్లెంల సైదులుతోపాటు వివిధ క్షేత్రాల హిందు సంఘాల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులపై ఉద్దేశపూర్వకంగానే దాడులు జరుగుతున్నాయని, ఈ దాడుల వెనుక ఉన్న మతోన్మాద శక్తులను కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా హిందువులపై జరుగుతున్న దాడులపై ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.



# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట :**
కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడీ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. మంగళవారం సూర్యాపేటలో కల్లుగీత కార్మిక సంఘం ఆఫీస్ బ్యానర్ సమావేశం (ఎంవిఎన్) ప్రజా భవనంలో జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవిందు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఎం వి రమణ హాజరై మాట్లాడారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. టాడీ కార్పొరేషన్ ఉద్దేశం వృత్తిలో ఆధునీకరణ పద్ధతులు తీసుకురావడం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కానీ నిధులు కేటాయింపు సరిగా లేకపోవడంతో ఆ పని చేయడం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులతో హైదరాబాదులోని నెక్లెస్ రోడ్‌లో నీరా కేఫ్ నిర్మించారని అన్నారు. ఇది రాష్ట్ర గీత కార్మికులందరి ఆస్తి అన్నారు. ఇది టూరిజం శాఖ ఆధీనంలో ఉండడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే టాడీ కార్పొరేషన్‌కు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తెచ్చిన యంత్రాలు, కట్టిన భవనం నిరుపయోగంగా ఉంటుందన్నారు. దీనిని వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి, ఈత ఉత్పత్తులు పరిశ్రమలు పెట్టి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వృత్తి చేసే వారందరికి ప్రమాద నివారణకు సేఫ్టీ





కిట్లులు త్వరగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు కల్లుగీత కార్మిక సంఘం కృషి చేస్తుందన్నారు. డిసెంబర్లో గీత కార్మికులతో సూర్యాపేట జిల్లాస్థ సదస్సు జరుగుతున్నది. ఈ తొమ్మిది నెలల కాలంలో వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు 8 కోట్లు వెంటనే ఇవ్వాలని, 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని భిక్షం, తుమ్మల సైదయ్య, గుణగంటి కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, బత్తుల జనార్ధన్, జెరిపోతుల కృష్ణ, బట్టిపల్లి నాగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి వేళ నిత్య కైంకర్య సమయ వేళలలో మార్పులు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో గురువారం దీపావళి పర్వదినం సందర్భంగా ఆలయంలో ఉదయం నిత్య కైంకర్య సమయ వేళలలో మార్పులు చేయడం జరిగిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కరరావు మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. గురువారం ఉదయం 3:30 నుండి 4:00 గంటల వరకు శ్రీ స్వామివారి సుప్రభాతము, ఉదయం 4:15 నుండి 4:45 గంటల వరకు శ్రీ స్వామి అమ్మవారలకు మంగళహారతులు, 4:45 గంటల నుండి 6:30 వరకు తిరువారాధన, బాలబోగము ఆరగింపు, 6:30 గంటల నుండి 4:30 గంటల వరకు శ్రీ స్వామివారికి నిజాభిషేకము, ఉదయం 7:30 గంటల నుండి శ్రీ స్వామివారికి సహస్రనామార్చన, శ్రీ సుదర్శన నారసింహ హోమం, ఉదయం 8:15 గంటల నుండి సర్వ దర్శనములు జరుగుతాయని పేర్కొన్నారు. ఆదేవిధంగా శ్రీ స్వామివారి సుప్రభాత దర్శనం టికెట్లు రద్దు పరచడమైనదని తెలిపారు.--

# మహత్మగాంధీ అతిబారీ విగ్రహ నిర్మాణంతో ఆలోచనలు ప్రతిబింబిస్తాయి

వలిగొండ ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో నిర్మించ తలపెట్టిన మహాత్మాగాంధీ అతిభారీ విగ్రహ నిర్మాణంతో మహాత్ముని ఆలోచనలు ప్రతిబింబిస్తాయని గాంధీ గ్లోబల్ జ్ఞాన ప్రతిష్ట జిల్లా కార్యదర్శి పాలకూర వెంకటేశం అన్నారు. మంగళవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ.. సుస్థిర అభివృద్ధి, విద్య, వైద్యం, సేంద్రియ వ్యవసాయం, ఇందన వనరులు, గ్రామీణ పరిశ్రమలు, అహింసపై గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలకు అర్ధమయ్యేలా కార్యక్రమాలు చెప్పడం జరుగుతుందని అన్నారు. అతిభారీ విగ్రహాన్ని నిర్మిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బెలిదే



నాగేశ్వర్, పబ్బు ఉపేందర్ బోస్, కొండూరు భాస్కర్, ఈతాప రాములు, గంజి నారాయణ, కాసుల వెంకన్న, బచ్చు శ్రీనివాస్, అచ్చిశెట్టి నరేంద్ర, గజ్జెల అమరేందర్, ఎమ్మె మల్లేశం, డొగిపర్తి సంతోష్, రాపోలు శ్రీను, శ్రీను, గరిజి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జిని తొలగించాలని బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం గాంధీబొమ్మ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పట్టణంలో ఉన్న బ్రిడ్జిని తొలగించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ.. పట్టణంలో గత ప్రభుత్వం కేవలం కాంట్రాక్టర్ల కోసం ఇష్టానుసారంగా స్థానికులకు ఉపాధి దూరం చేస్తూ బ్రిడ్జి నిర్మాణం చేసిందని, అయితే దీనివలన రోడ్డుకు ఇరువైపులా వ్యాపారులు రోడ్డుపైన పాడడమే కాకుండా ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయని, దీంతోపాటు తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, గత అసెంబ్లీ ఎలక్షన్‌లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన మేనిఫెస్టోలో కూడా బ్రిడ్జిని తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పటివరకు కూడా ఆ అంశంపైన ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. దీనిని నిరసిస్తూ స్థానికులతో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వోకి వినతిపత్రం



అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అచ్చయ్య, స్టేట్ సెల్ మెంబర్ రచ్చ శీను, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, బీసీ మోర్చ అధ్యక్షులు మందోజి నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడుగు రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ల సందర్శన

**-ఆర్పీలతో సమీక్ష సమావేశం, స్కీం గురించి అధికారులకు అవగాహన**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్టేట్ మిషన్ కో-శక్తి కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్టేట్ మిషన్ కో ఆర్డినేటర్ ప్రసన్న కుమార్ భువనగిరి పురపాలక సంఘ పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించి సందర్శించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సమ భావనసంఘం నుండి స్వాతి, యూసఫ్ నగర సంఘ బంధం బట్టు సావిత్రి, బట్టు పూర్ణలతలకు రూ.10లక్షలు మెప్మా వారి సహకారంతో బ్యాంకు లోను మంజూరు ఇప్పించి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో భాగంగా న్యూ బస్టాండ్ దగ్గర సందర్శించి తగు వివరములు అడిగి, వారి యొక్క వ్యాపారం ఏ విధంగా నడుస్తుందో అడిగి తెలుసుకోవడం జరిగింది.



ఇట్టి సందర్శన అనంతరం ఆర్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించి ఇందిరా మహిళా శక్తి స్కీమ్ గురించి మున్సిపల్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్, అర్బన్ పీడీ రమేష్ బాబు, మెప్మా అధికారులు, సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు వాసాలమర్రి, కొండాపూర్, వీరారెడ్డిపల్లి, గంధమల్ల, ములకలపల్లి, పెద్ద తండా, పల్లెపహాడ్, చిన్న లక్ష్మాపూర్, గోపాల్పూర్, నాగాయపల్లి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాణ్యమైన వడ్లను అమ్మి నాణ్యమైన ధరను పొందాలని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పట్టు నాయక్, మాజీ ఎంపిటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, ఆలేరు మార్కెట్ కమటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ**

ప్రభాతవార్త బొమ్మలరామారం:

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ అన్నారు. మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ గుదే బాల నరసింహ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రాలను మండలంలోని హాజీపురం నాగినేనిపల్లి మేడిపల్లి మైలారం గ్రామాలలో వడ్ల కొనుగోలు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసుతనందని, సకాలంలో వడ్లు కొనుగోలు చేసి రైతులకు మేలు చేస్తుందని ఆమె అన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేశ్ ఫైలెట్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే రైతుల పక్షపాతి అని రైతులు పండించే ప్రతి గింజ కొంటాం అని అన్నారు. కొత్తగా చైర్మెన్ అయిన రేఖను తన స్వగృహంలో సన్మానం చేసి లక్ష్మీ నరసింహ స్మావివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దేశెట్టి చంద్రశేఖర్, శీను నాయక్, పీఏసిఎస్ డైరెక్టర్లు మోకు మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మర్రి రమాదేవి, వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగీత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# యాదగిరీషుని జిల్లా నూతన కలెక్టర్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ ఎం.హన్మంతరావు దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

ఆలేరు ప్రభాతవార్త:



ప్రభుత్వం కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని మునిసిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థుల నుండి అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలో భాగంగా డిగ్రీ కళాశాలను సందర్శించామన్నారు. విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయడం అవాస్తవమని అన్నారు. ఫీజు విషయంపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులుకు ఫీజు, రియాంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.రవీందర్, స్టాప్ సెక్రటరీ డాక్టర్ సిహెచ్.జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో వైస్ చైర్మన్‌ను అవమానపరిచిన సింగిల్ విండో చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో వాసాలమర్రి సెక్టార్ కింద ఉన్నటువంటి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్‌ను పిఎసిఎస్ వైస్ చైర్మన్ లేకుండానే ప్రారంభించారని పిఎసిఎస్ చైర్మన్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌పై తక్షణమే జరిపి చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు అన్నారు. అనంతరం గ్రామ రైతులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసమర్థత పాలన వ్యవహరించిన అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు, గ్రామస్తులు లేకుండానే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏ విధంగా ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోనే జహంగీర్, రెబ్బ సత్తయ్య, గోనె కృష్ణ, సింగం ప్రభాకర్, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు గోనె శోభ, గోనే నర్సింలు, బండారి శ్రీశైలం, గోనె దుర్వాసులు, లక్కాకుల శ్రీరాములు, వల్లపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 31న జరిగే ఏఐటియుసి 105వ ఆవిర్బావ దినోత్సవం జయప్రదం చేయండి



హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త

ఈనెల 31న జరిగే ఏఐటియుసి కార్మిక సంఘం 105వ ఆవిర్బావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మార్కెట్ యార్డులో సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఏఐటియుసి అనుబంధఅన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఈ ఆవిర్బావ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 1920 అక్టోబర్ 31న స్వాతంత్ర్యం రాక పూర్వమే ఏఐటియుసి కార్మిక సంఘం స్థాపించబడిందని నాటి నుండి నేటి వరకు కార్మికుల సంక్షేమం కోసం సంఘం పని చేస్తుందని అన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన కార్మికుడికి రూ.5 వేల పింఛన్ అందివ్వా లని కోరారు. ఈ కార్య క్రమంలో బాణావత్ సైదులు, పండగ వెంకన్న, జక్కుల మల్లయ్య, బి.వెంకటాద్రి, పానుగోతు గోపి, బి.అంజయ్య, బి.రామ్మూర్తి, జట్టి వెంకన్న, చక్రాల వెంకటేశ్వర్లు, సిపాయి

## గనుల నిర్వహణలో మహా సిమెంట్‌కు ఉత్తమ అవార్డులు




మేళ్లచెరువు అక్టోబర్ 29 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమకు మంగళవారం అంజనీ సిమెంట్స్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సున్నపురాయి గనుల భద్రతా వారోత్సవాలముగింపు కార్యక్రమాల్లో చౌటపల్లి సున్నపురాయి గనులకు, వేపలమాదారం సున్నపురాయి గనులకు నిర్వహణలో, భద్రతా ప్రమాణాల్లో రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులను డైరెక్టర్ ఆఫ్ మైన్స్ మరియు సేఫ్టీ రాష్ట్ర అధికారి ఉమేష్ మధుకర్‌రావు చేతుల మీదుగా మై హోం ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, మైన్స్ సీనియర్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మై హోం పరి శ్రమలో జరిగిన ఉద్యోగ, కార్మికుల సమావేశంలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గనుల నిర్వహణలో ఉత్తమ అవార్డులు లభించడం కార్మికుల, ఉద్యోగుల ఉమ్మడి కృషి, శ్రద్ధ ఫలితమేనని అన్నారు. ఉద్యోగులందరినీ, కార్మికులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు నిరంతర కృషి



నేరేడుచర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు నిరంతరం కృషి చేస్తుందని పిఆర్‌టియు మండల అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆయనమంగళవారం నేరేడుచర్ల మండలం సోమవరం, దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ పిఆర్‌టియు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. సరీస్ రూల్స్ మిగిలిన సమస్యలన్నీ పరిష్కరించబడాలంటే శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్‌టియు సంఘం అగ్రభాగాన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నెం ఉమాపతిరెడ్డి, మండల కార్యదర్శి బి.నాగయ్య, దాసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు బాలు, స్రవంతి, బి.రేణుక,సురేందర్, గోవిందయ్య, వినోద్, సైదయ్య, సైదాబి, హరీష్ , శ్రీనివాస్, పిఎస్ సోమవరం ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం లక్ష్మయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలు బంక్‌లో కల్తీ మాయాజాలం

**వెలుగుచూసిన నమ్మలేని నిజాలు**

**పట్టించుకోని అధికారులు**

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**

పెట్రోలు ధరలు అసలకే మండిపోతుంటే , అందులో కల్తీ చేస్తూ కొందరు ధనార్జనకు పాల్పడుతున్న వైనం దమ్మపేట పట్టణంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు ఆరోపిస్తున్న వివరాల మేరకు అశ్వారావుపేట మండలానికి చెందిన వ్యక్తి స్థానికంగా ఓ ఆటో మొబైల్స్ షాపు నడుపుకుంటూ ప్రతి రోజు తన స్వగ్రామం ద్విచక్రవాహనంపై వెళ్ళి వస్తుంటాడు. ఈ క్రమంలో తన ద్విచక్రవాహనంలో ఇందనం లేకపోవడంతో దగ్గరలో ఉన్న పట్టణంలోని ఓ పెట్రోలు బంక్‌లో 190రూపాయల పెట్రోలు పిల్ చేయించుకున్నాడు. అక్కడి నుండి దాదాపుగా రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శివాలయం సమీపంలోకి వెళ్ళే సరికి తన ద్విచక్రవాహనం మొరాయించింది. దాంతో ఆ వ్యక్తి బైక్ మెకానిక్ ను సంప్రదించి బైక్‌ను షెడ్ కు నెట్టుకెళ్ళారు. అక్కడ అన్ని విధాలుగా పరిశీలించి చూడగా కార్బ్యూరేటర్ చెక్ చేశారు. దానిలో పెట్రోలు తీసి బైక్‌కు ఉన్న కార్బ్యూరేటర్ శుభ్రపరిచే క్రమంలో పెట్రోలు ఓ పెట్రోలు శాతం లేదని మెకానిక్ గమనించారు. పెట్రోలు ఎక్కడ ఫిల్ చేయించావని అనుమానంగా ప్రశ్నించగా దగ్గరలో ఉన్న బంక్‌లో తీసుకున్నానని సమాధానం ఇవ్వడంతో బైక్ మెకానిక్ నిర్ఘాంతపోయాడు. వెంటనే బైక్‌లో ఉన్న మిగతా పెంట్రోలు కూడా తీసి ఓ బాటిల్ లో ఫిల్ చేయగా కేవలం 700 మి.లీ. మాత్రమే పెట్రోలు రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. అప్పుడే పావుగంట క్రితం బంక్‌లో 190రూపాయలకు తీసుకున్న పెట్రోలు ఇంతలోనే ఇలా ఎందుకు అయ్యిందో తెలియక ఆశ్చర్యపోవడం జరిగింది. పెట్రోలు బంక్ వద్దకు వెళ్ళి పంపు ఆపరేటర్ ను ప్రశ్నించగా నేను కరక్ట్ గానే పెట్రోలు పోశాను అని సమాధానం ఇవ్వడంతో స్థానికంగా ఉన్న కొందరు మీడియా దృష్టికి ఈ విషయాన్ని చేరవేశారు. విషయం తెలుసుకుంటున్న క్రమంలోనే కొందరు వ్యక్తులు మీడియా వారికి ఫోన్ చేసి అక్కడ విషయం బయటకు రాకూడదంటూ చెప్పడం జరిగింది. వివరాలన్ని ఒటిని సేకరించుకొని బంక్ యాజమాన్యాన్ని వివరాలు అడిగేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు. మరుసటి రోజు వెళ్ళి ప్రయత్నించగా మీటింగ్ లో ఉన్నామంటూ కాలయాపన చేశారు. చివరకు ఫోన్‌లో స్పందిస్తూ ఆ పెట్రోలుకు మాకు ఎటువంటి సంబంధం లేదనడం తో ఆ యజమానికి ఎంత బాధ్యత ఉందోనని విషయం తెలుస్తుంది. ఎవరికీ సంబంధం లేనప్పుడు ఆ బైక్ లోకి కల్తీ పెట్రోలు ఎలా వచ్చిందనేది ప్రశ్నగా మిగిలింది. ఇక్కడ ద్విచక్రవాహనదారులు ఆలోచిం చాల్సిన విషయం ఏమంటే 190 రూపాయలకు ఎంతవరకు పెట్రోలు వస్తుంది.? దాదాపుగా 1.75 పాయింట్స్ రావాల్సి ఉంటుంది. కానీ బాధితుడు దగ్గర మాత్రం 800మి.లీ. లు మాత్రమే ఎందుకు బైక్ నుండి బయటకు వచ్చింది. ? ఆ పెట్రోలు కల్తీ ఎలా జరిగింది...? బంక్‌లో జరిగిందా..? లేక బయట జరిగిందా..? అనే విషయాలు ఆలోచించాలి.



# హుజూర్ నగర్ వార్త

## అక్టోబర్ 30న జిల్లా స్థాయి పాఠశాల కబడ్డీ క్రీడా పోటీలు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎస్ఎస్పీ క్యాంప్ పాఠశాల ఆవరణలో అక్టోబర్ 30న పాఠశాల బాల,బాలికల అండర్ 14, అండర్ 17 విభాగాల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడా పోటీల సెక్రటరీ దేవిశెట్టి రవి తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

## బిజెపి పార్టీ విశ్వకర్మ విభాగ కన్వీనర్‌గా గోధూరి బ్రహ్మాచారి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గ బిజెపి పార్టీ విశ్వకర్మ విభాగం నియోజకవర్గ కన్వీనర్‌గా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన గోధూరి బ్రహ్మాచారిని నియమిస్తూ ఆ పార్టీవిశ్వకర్మ జిల్లా కన్వీనర్ కట్టుకోజు నాగేంద్రచారి ఆదేశాలు జారీ చేశారు. కోదాడలో మంగళవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న ప్రభారీ మర్రి రాజశేఖర్‌రెడ్డి, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ సమక్షంలో నియోజకవర్గ కన్వీనర్‌గాగోధూరి బ్రహ్మాచారిని నియమించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనను సన్మానించడం జరిగింది. నియోజకవర్గ విశ్వకర్మ విభాగం కన్వీనర్ గోధూ రి బ్రహ్మాచారి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. పిఎం విశ్వకర్మ పథకానికి అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాతులూరి హనుమంతరావు, భద్రంరాజు కృష్ణంరాజు, ఒరుగంటి పురుషోత్తం, సత్యనారాయణ, వం గాల పిచ్చయ్య, జెల్లా జనార్దన్, బాణాల సాయిసతీష్, నాగిరెడ్డి వీరారెడ్డి, అంజిరెడ్డి, బత్తుల సైదులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

నేరేడుచర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని అంగన్వాడి కేంద్రం -6లో మంగళవారం ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆయుర్వేద వైద్యం గురించి, మన వంటింట్లో దొరికే పసుపు, అల్లం, దాల్చిన చెక్క, వాము, మిరియాలు, ధనియాలు మొదలగువాటితో చిన్న చిన్న వ్యాధులను వెంటనే దూరం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమ కమిషన్ రైతుల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తుంది

**రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్**

*తుంగతుర్తి 29 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రైతు సంక్షేమ కమిషన్ దేశానికే ఆదర్శంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ఉపయోగపడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సొసైటీ కార్యాలయంలో చైర్మెన్ గుడిపాటి సైదులు ఆధ్వర్యంలో సొసైటీ డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సంక్షేమ కమిషన్ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏర్పాటు కాలేదని అన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమ కమిషన్ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పనిచేస్తుందన్నారు. రైతు సంక్షేమ కమిషన్ విధి విధానాలు ఇంకా పూర్తిస్థాయిలో రూపొందలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రైతు సంక్షేమ కమిషన్ అధ్యక్షుడితో పాటు ఏడుగురు సభ్యులను ప్రభుత్వం నియమించిందని అన్నారు. తనను రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ తన శక్తి వంచన లేకుండా రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మెన్ మోడెం శ్రీలత ఉపేందర్, డైరెక్టర్లు రామచంద్రు, రవిందర్‌రెడ్డి, యాకయ్య, భిక్షంరెడ్డి, మాజీదు, మాజీ సర్పంచ్ మిర్యాల జనార్ధన్, మధు తదితరులు పాల్గొన్నారు




# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల మంజూరీకై పోరుబాటను విజయవంతం చేయాలి

**-రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి**

*రాజాపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :*

మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేసి గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్‌లు ఖర్చు చేసిన నిధులమంజూరీకై వచ్చే నెల 4న నిర్వహించే పోరుబాటను విజయవంతం చేయాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి కోరారు. మంగళవారం రాజాపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నవంబర్ 4న ఉదయం 8 గంటలకు బంజారాహిల్స్ పెద్దమ్మగుడి వద్దకు సర్పంచ్‌లు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. వడ్డీలకు డబ్బులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేసినప్పటికీ నిధులు మంజూరు కాలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బకాయి బిల్లులు చెల్లించి సర్పంచ్‌లను ఆదుకోవాలని, లేనిపక్షంలో కొందరు సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమిస్తామని గుంటి మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు.

# గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

*తుంగతుర్తి 29 ప్రభాతవార్త*



అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామంలో జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని జిల్లా ఆర్య వైశ్య సంఘం పొలిటికల్ చైర్మెన్ తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుని విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం చాలా బాధకరమని అన్నారు. మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాశెట్టి వెంకన్న, మహిళ అధ్యక్షురాలు తల్లాడ సూర్యకళ, తోట సులోచన, ఈగ కవిత, బండారు దయాకర్, వినయ్, బండారు నాగన్న, కేదారి తల్లాడ శ్రీను, తల్లాడ భిక్షం, తల్లాడ శ్రీహరి, గోపారపు సత్యనారాయణ, రాజు, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపకశక్తి పెంపొందించే విధంగా ఇంపాక్ట్ మ్యాజిక్ షో

*నేరేడుచర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త*




ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ హరివిల్లు ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్లలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం, ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో వేరు వేరుగా నిర్వహించిన మ్యాజిక్ షో జ్ఞాపకశక్తిని పెంపొందించే విధంగా ప్రదర్శించారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ నేరే డుచర్ల హరివిల్లు, సూర్యాపేట ఏరియా ఇంఛార్జ్ వీరవల్లి శ్రీలత అధ్యక్షతన శిక్షకులు శ్రీకాంత్ నిర్వహించిన మ్యాజిక్ షో విద్యార్థులను ఆలోచించే విధంగా అలరించి ప్రదర్శన ద్వారా చైతన్యం కలిగించారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసించే విద్యార్థినీ విద్యార్థులకు మ్యాజిక్ ద్వారా గోల్ సెట్టింగ్, మెమరీ టెక్నిక్స్, ఈజీ మాథ్స్, స్టడీ టెక్నిక్‌లపై సంపూర్ణఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు మంచి అవగాహన కల్పిస్తూ మ్యాజిక్ షో చేయడం అనేది గొప్ప విషయంఅని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో శ్రీవాణి స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొణతం సీతారాంరెడ్డి, ప్రగతి స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్‌రెడ్డి,డైరెక్టర్ కొప్పుల రంగారెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామికి పూజలు

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో గల క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం పంచామృత అభిషేకం, 108 తమలపాకుల ఆకుపూజతోపాటు గంధసింధూరం, పానకం, వడపప్పు, పలు రకాల పండ్లు, నారికేళం, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామికి రూ.18,116లతో అద్దాలతో చేసిన తలుపులను శీలం నరేష్, నవ్య దంపతులు, శీలం ఆదెమ్మలు బహుకరించారు. ఆలయ చైర్మన్ ఎరగాని గురవయ్య దాతలకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిపిరిశెట్టి హరీష్, కోలా కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల నర్సింహారావు, పెనుబల్లి హనుమంతరావు, మెరిగ కవిత, ఈవో లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ప్రభాకర్, వీరబాబు, సందీప్, సకు బాయమ్మ, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 32 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*

సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.32 వేల చెక్కును మండల పరిధిలోని బూరుగడ్డ మాచారంకు చెందిన మాద్గుల అంజయ్యకు మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అందించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ నిరుపేదలకు సిఎం సహాయనిధి గొప్ప వరమని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామంలోని నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం నాగయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య, ఎరగాని నర్సింహారావు, ఎరగాని గోపి, బత్తిని వీరబాబు, ఆవుల నాగేంద్రబాబు, చిమట కొండలు, మాద్గుల లింగయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్‌జిబి సభ్యులుగా జుట్టుకొండ

*గరిడేపల్లి,అక్టోబర్ 29 ప్రభాతవార్త*



కృషి భారతి కో ఆపరేటివ్ లిమిటెడ్ ఆర్‌జిబి సభ్యులుగా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని హాకా భవన్‌లో జరిగిన ఎన్నికల్లో జుట్టుకొండ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారత ప్రభుత్వం నుంచి స్వతంత్ర నియంత్రణ పొందిన బహుళ రాష్ట్ర సమకార సంస్థ అయిన కృషక్ భారతి కో ఆపరేటివ్ లిమిటెడ్ హైదరాబాద్ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తన ఎంపిక మరింత బాధ్యత పెంచిందని, సహకారసంఘం ద్వారా రైతులకు మేలు జరిగేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడు శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డితో పాటు రాయినిగూడెం సహకార సంఘం పాలకవర్గం సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# యాదగిరీషుని సన్నిధిలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు

–ఘనంగా నిర్వహించనున్న శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతాల

–వివరాలు వివరాలు వెల్లడించిన ఈవో ఏ.భాస్కరరావు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** 02 నవంబర్ 2024 నుండి 01 డిసెంబర్ 2024 వరకు కార్తీకమాసం విశేషమైన పరమ పవిత్రమైన మహిమాన్వితమైన మాసమైనందున ఇట్టి మాసము నందు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకోవడంతోపాటు శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతాలు చేయించుకోవడం ఆనవాయితీ అనాధిగా వస్తుందని, ఈ దేవస్థానం నందు ప్రతినిత్యం శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతములు 4 బ్యాచుల చొప్పున నిర్వహించబడుతున్నందున కార్తీకమాసం సందర్భంగా నవంబర్ 2 నుండి డిసెంబర్ 1 వరకు భక్తుల సౌకర్యార్థం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు 6 బ్యాచ్‌ల చొప్పున కొండ క్రింద వ్రతమండపం ఆవరణలో గల హాల్స్ – 1, 2లలో రోటేషన్ పద్ధతిన వ్రతములు జరిపించుటకు నిర్ణయించినట్లు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.భాస్కరరావు మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా ఉదయం 7:00 గంటల నుండి 8:00 గంటల వరకు మొదటి బ్యాచ్, ఉదయం 9:00 గంటల నుండి 10:00 గంటల వరకు రెండవ బ్యాచ్, ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు మూడవ బ్యాచ్, మధ్యాహ్నం 1:00 గంట నుండి 2:00 గంటల వరకు నాల్గవ బ్యాచ్, మధ్యాహ్నం 3:00 గంటల నుండి 4:00 గంటల వరకు ఐదవ బ్యాచ్, సాయంత్రం 5:00 గంటల నుండి 6:00 గంటల వరకు ఆరవ బ్యాచ్ వ్రతాలు జరిగే వివరాలు తెలిపారు. నవంబర్ 15వ తేదీన శుక్రవారం కార్తీకశుద్ధ పూర్ణిమ రోజున ఉదయం 5:30 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు ఎనిమిది బ్యాచ్‌ల చొప్పున ఉదయం 5:30 గంటలకు మొదటి బ్యాచ్, ఉదయం 7:30 గంటలకు రెండవ బ్యాచ్, ఉదయం 9:30 గంటలకు మూడవ బ్యాచ్, ఉదయం 11:30 గంటలకు నాల్గవ బ్యాచ్, మధ్యాహ్నం 1:30 గంటలకు ఐదవ బ్యాచ్, మధ్యాహ్నం 3:30 గంటలకు ఆరవ బ్యాచ్, సాయంత్రం 5:30 గంటలకు ఏడవ బ్యాచ్, సాయంత్రం 7:00 గంటలకు 8వ బ్యాచ్ వ్రతములు జరుగునని పేర్కొన్నారు. అదేవిధంగా అనుబంధ ఆలయమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవాలయం, పాతగుట్ట నందు ప్రస్తుతం నిర్వహిస్తున్న 3 బ్యాచ్‌లకు అదనంగా 3 బ్యాచ్‌లు మొత్తం 5 బ్యాచ్‌లు ఉదయం 7:00 గంటల నుండి 8:00 గంటల వరకు మొదటి బ్యాచ్, ఉదయం 9:00 గంటల నుండి 10:00 గంటల వరకు రెండవ బ్యాచ్, మధ్యాహ్నం 12:00 గంటల నుండి 1:00 గంటల వరకు మూడవ బ్యాచ్, మధ్యాహ్నం 2:00 గంటల నుండి 3:00 గంటల వరకు నాల్గవ బ్యాచ్, సాయంత్రం 4:00 గంటల నుండి 5:00 గంటల వరకు ఐదవ బ్యాచ్ వ్రతాలు జరిపించుటకు నిర్ణయించబడిందన్నారు. కార్తీక పూర్ణిమ సందర్భంగా పాతగుట్ట నందు ఉదయం 7:00 గంటలకు మొదటి బ్యాచ్, ఉదయం 9:00 గంటలకు రెండవ బ్యాచ్, ఉదయం 11:00 గంటలకు మూడవ బ్యాచ్, మధ్యాహ్నం 1:00 గంటకు నాల్గవ బ్యాచ్, మధ్యాహ్నం 3:00 గంటలకు ఐదవ బ్యాచ్, సాయంత్రం 5:00 గంటలకు ఆరవ బ్యాచ్ వ్రతాలు జరిపించునని తెలిపారు. నవంబర్ 15 శుక్రవారం కార్తీకపూర్ణి సందర్భంగా ప్రధానాలయం, శివాలయం నందు సాయంత్రం 6:30 గంటలకు ఆకాశదీపారాధన కార్యక్రమం నిర్వహించబడునని ఆయన తెలిపారు.



# సర్వే నమోదులో అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు నమోదులో పొరపాట్లకు తావివ్వరాదని, పటిష్టంగా చేపట్టేందుకు పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే వివరాల నమోదుపై అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా మాస్టర్ ట్రైనర్స్‌తో మండలస్థాయి ట్రైనర్స్‌కి విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన సర్వేపై మండలస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సర్వేను చేపట్టే విధానంపైన ఎన్యుమరేటర్‌లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాకోడ్‌తోపాటు మండలం గ్రామపంచాయతీ, హాబిటేషన్ కోడ్‌లను తప్పక నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్‌లలోని అన్నికుటుంబాలను ఖచ్చితంగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి



కె.రాము, ఈడీఎం గౌతమ్, డీసీఈబీ మాస్టర్ ట్రైనర్ రామరాజు, మండల మాస్టర్ ట్రైనర్‌లు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట తహసీల్దార్‌గా ప్రకాష్‌రావు

*బచ్చన్నపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల తహసీల్దార్‌గా ఎన్‌టీ. ప్రకాష్‌రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో డీఏవోగా విధులు నిర్వహించి బదిలీపై బచ్చన్నపేట తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. బచ్చన్నపేట తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన మహిపాల్‌రెడ్డి దేవరుప్పుల మండల తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.

## బాణసంచా దుకాణదారులు నిబంధనలు పాటించాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంట్లో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు పిల్లలకు తల్లిదండ్రులు సూచనలు ఇవ్వాలన్నారు. జనగామ రూరల్ సర్కిల్ పరిధిలోని రఘునాథపల్లి, లింగాలఘణపురం, చిల్పూరు మండలాల్లో దీపావళి సందర్భంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా అనుమతి లేకుండా బాణసంచా ఇండ్లలో షాపులలో జనసముదాయాల మధ్య గోదాములలో నిల్వచేసినా లేదా లైసెన్స్ లేకుండా అనధికార విక్రయాలు జరిపినా అదేవిధంగా బాణసంచా విక్రయించే దుకాణ దారులు పోలీసుల సూచనలు, నియమ నిబంధనలను పాటించకపోయినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ కలిగిన వారు దీపావళి సామాగ్రి ఉన్న ప్రదేశాలలో ఫైర్ సేఫ్టీ ఖచ్చితంగా పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.

## వీహెచ్‌పీ జిల్లాప్రధాన కార్యదర్శిగా డా.మోహనకృష్ణ భార్గవ

*జనగామ, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఐదుజిల్లాల కార్యవర్గ ముఖ్య పదాధికారులతో నందాల చందర్‌బాబు అధ్యక్షతన వరంగల్ విభాగ్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులు బొజ్జనపల్లి నరసింహమూర్తి ముఖ్య అతిథిగా, భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్‌గా శివరాములు అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, సామాజిక కవి, రచయిత డా.ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ ను జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేశారు. ఈసందర్భంగా రాష అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ విశ్వశాంతి, ధర్మపరిరక్షణ, హిందూజాగృతి, ఆధ్యాత్మిక ధార్మిక చైతన్యం, ఏకతా సత్సంగం, సేవా సంస్కరణ వంటి అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించే ప్రపంచస్థాయి సంస్థ విశ్వహిందు పరిషత్ కుటుంబంలోకి మోహనకృష్ణకు కాషాయ కండువా కప్పి స్వాగతం పలికారు. మోహనకృష్ణ తనదైన రచనలు, ఆధ్యాత్మిక చైతన్య కార్యక్రమాలు, పటిష్టమైన సంఘ నిర్మాణ శైలి, వ్యక్తినిర్మాణం, వ్యవస్థలో చైతన్యం తీసుకరాగల సామర్థ్యం అనేక రంగాలలో నిష్ణాతులైన తీరు ఈపదవికి సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం కలిగించిందని, ఉన్నత విద్యావంతులైన వారు సమాజంలో ఆధ్యాత్మిక ధార్మికచైతన్యం తీసుకవచ్చేందుకు కృషిచేయాల్సిందిగా కోరుతూ అభినందించారు. అనంతరం మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్పగించిన విహెచ్‌పీ రాష్ట్ర, క్షేత్ర విభాగ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జయపాల్‌రెడ్డి, దేవరావ్, ప్రధానకార్యదర్శులు, పదాధికారులు పాల్గొని మోహనకృష్ణకు అభినందనలు తెలియచేశారు.

## భాస్కర్ కుటుంబానికి అండగా బీఆర్ఎస్‌పార్టీ

*రఘునాథపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పారపు భాస్కర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా మంగళవారం మాజీ మంత్రి డా.టి.రాజయ్య శ్రీమన్నారాయణపురంలోని వారి నివాసంకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి బీఆర్ఎస్‌పార్టీ తరుపున రూ.పదివేలు ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తప్పరా భాస్కర్, కుటుంబానికి బీఆర్ఎస్‌పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ పై.కుమార్‌గౌడ్, మండలపార్టీ కన్వీనర్, ముసిపట్ల విజయ్, తిప్పారపు బాబు కొర్ర రాజేందర్‌నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా బానాసంచా అమ్మినవారిపై చట్టరీత్యాచర్యలు

*పాలకుర్తి, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో దీపావళి పండుగను పురస్కరిం చుకొని నియోజకవర్గ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని దుకాణదారులు ఎవరూ కూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించరాదని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి గల దుకాణదారులు చట్టంలో పేర్కొన్న విధంగా ఫైర్ సంబంధిత శాఖల అన్నిరకాల అనుమతులు తీసుకోవాలని, అనుమతిలో పేర్కొన్న విధంగా అన్నిరకాల ఫైర్ సేఫ్టీ పద్ధతులు, పరికరాలు ఉండేవిధంగా చూసుకోవాలని, ఎవరైనాదుకాణ దారులు అనుమతి లేకుండా బాణాసంచా నిలువ చేసినా, విక్రయించినా వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడునని, బాణాసంచా నిల్వ, అనుమతి లేకుండా అమ్మేవారి వివరాలు ఉంటే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. సీసీకెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు పవన్‌కుమార్, సృజన్‌కుమార్, లింగారెడ్డి, పోలీసు సిబ్బంది దుకాణ యజమానులు, పెట్రోల్‌బంక్ యజమానులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి



*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా సోమవారం బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉదయం నల్గొండ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సైతం మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వాటి ప్రాధాన్యతలు, తన శాఖ రోడ్లు భవనాలతో పాటు ప్రస్తుతం ప్రాధాన్య కార్యక్రమాలైన ధాన్యం సేకరణ తదితర అంశాలపై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేయడమే కాకుండా అన్ని అంశాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్ ఎస్పీలకు చెప్పారు.

# బీబీనగర్ ఎయిమ్స్‌లో డ్రోన్ ద్వారా వైద్య సేవలు ప్రారంభం

## వర్చువల్ ద్వారా ప్రారంభించిన ప్రధాని మోడీ

*బీబీనగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ లో డ్రోన్ సేవలను ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. న్యూ ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదంలో ధన్వంతరీ జయంతితో పాటు 9వ ఆయుర్వేద దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రూ.12850 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇందులో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ లో డ్రోన్ల వినియోగం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రి రోగుల నుంచి సేకరించిన శాంపిల్స్ తరలించి అతి తక్కువ సమయంలో పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షల అనంతరం రిపోర్టులను రోగులకు కావాల్సిన ముందలను అందించనున్నారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు నిరంతరాయంగా ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడంలో ఇది నిరంతరం సంరక్షణగా గుర్తించబడిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు మరియు ఊహించిన భవిష్యత్తు సూత్రాలకు సమానంగా గ్రోడ్ సేవలు పనిచేస్తాయని తెలిపారు. బీబీనగర్‌లోని డ్రోన్ 38 కిలోల పేలోడ్ కెపాసిటీ మరియు 30-60కి.మీల కవరేజీతో కూడిన చిన్న మానవరహిత వైమానిక వాహణం అని అన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా బీబీనగర్‌లోని కొండమడుగు, బొమ్మలరామారం మండల కేంద్రం, భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంపిక చేసుకుని పరీక్షలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ॥డా॥రాహుల్ నారంగ్, డా॥సంగీత సంపత్, డా॥నితిన్ జాన్, మెడికల్ సూపరిండెంట్ ప్రొ॥డా॥అభిషేక్ అరోరా, డిప్యూటీ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ డా॥బిపిన్ పి.వర్గీస్, ఐసిఎంఆర్ ప్రోగ్రాం ప్రతినిధులు సుమిత్ ఆగర్వాల్, డ్రోన్ యూనిట్ ఇంచార్జీ సైంటిస్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ కుల్దీప్ నిగమ్, జిల్లా క్షయవ్యాధి అధికారి సాయి శోభ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా॥శిల్పిని, విద్యార్థులు, ఆశా వర్కర్లు తదితరులున్నారు.



# సంక్షేమ పథకాలు ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు రావు

*భువనగిరి ప్రభాతవార్త:*

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతురావు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్‌లోని అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖలకు చెందిన అధికారులు అందరు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపాలని అన్నారు. జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ లక్ష్మి నరసింహాస్వామివారి ఆశీస్సులతో యాదాద్రి భువనగిరి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడపటానికి నా వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ విభాగాల జిల్లా అధికారులతో డిపార్ట్మెంట్ వారీగా సమీక్షించారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు అందేలా కృషి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక కార్యనిర్వాహఖ అధికారి శోభా రాణి, ఆర్‌డిఓలు, చౌటుప్పల్ శేఖర్ రెడ్డి, భువనగిరి కృష్ణా రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి బాధ్యతలు స్వీకరణ

*నల్గొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*


నల్లగొండ జిల్లా కలెక్టర్ గా ఇలా త్రిపాఠి సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఐఏఎస్ అధికారులను భారీగా బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా నల్గొండ జిల్లా కలెక్టర్‌గా ఇంతకాలం పని చేసిన నారాయణ రెడ్డిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో నల్గొండ జిల్లా కలెక్టర్‌గా ఇలా త్రిపాటిని నియమించారు. ఆమె రాష్ట్ర పర్యాటక శాఖ సంచాలకంగా పనిచేశారు. ఆమె నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన త్రిపాఠికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె మంగళవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనములు, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతురావు

*భువనగిరి ప్రభాతవార్త:*

సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు ఇంటింటి సర్వే కార్యక్రమం ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్‌లు పిపిటి ద్వారా సర్వే ఏ విధంగా చేయాలన్నది అందరికీ అవగాహన కల్పించారు. సంబంధిత కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్‌లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌లకు ఆదేశించారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు సర్వే పనిని వేగంగా, విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవవసరమైతే అదనంగా ఎమ్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా ముఖ్య కార్యనిర్వాహక అధికారి శోభరాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపీడీవో, మున్సిపల్ అధికారులు. ఏఎస్ఓ, ఎంపీఎస్, టీచర్స్ పాల్గొన్నారు.



# మూసీ ప్రక్షాళన జరిగితేనే రైతుల జీవితాలు మెరుగు

## -మార్కెట్ కమిటీ చైర్మన్ కునుకుంట్ల రేఖ బాబురావు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మూసి పరివాహక ప్రాంతాల రైతుల జీవితాలు మెరుగుపడాలంటే మూసి ప్రక్షాళనతోనే సాధ్యమని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులతో కలిసి బొల్లెపల్లి కాలువపై



జరుగుతున్న సర్వే పనులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం, నీళ్లు, నిధులు, నియామకాల కొరకు సాధించుకున్నప్పటికీ, గత పదేళ్లలో ప్రభుత్వ దోపిడి, నిరంకుశ పాలనకు ప్రజలు స్వస్తి పలికారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, పార్టీకలతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. బొల్లెపల్లి గ్రామ ప్రజల ఽచిరకాల స్వప్నం అయినా పెద్ద కాలువ పనులకు స్వీకారం చుట్టి, పనులు విజయవంతంగా చేయడానికి కృషి చేస్తున్నందుకు బొల్లేపల్లి గ్రామ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది బుచ్చి రెడ్డి, మాజీ ఎంపిటీసీ గడ్డమీద చంద్రకళ వీరస్వామి, సిరివెనుకుంట మాజీ సర్పంచ్ పడాల అనిత వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిడి బాలయ్య, గోదా మల్లేష్ గౌడ్, సిరివెనకుంట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రభాకర్ గోపాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కనకుంట్ల కొండల్, గుండు కృష్ణ, మాద సత్యనారాయణ, చిన్నపాక బాలస్వామి, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా మనోహర్

*యాదాద్రి భువనగిరి, ప్రభాతవార్త :*

భువనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ ఎం. మనోహర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంత కాలంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నియామకంలో యాదాద్రి జిల్లాలో కొంత వివాదస్పదం చోటు చేసుకుంది. ఎట్టకేలకు పూర్తిస్థాయిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ మనోహర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు చేసింది. ఇప్పటి వరకు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిగా డాక్టర్ యశోద విధులు నిర్వహించారు.